జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | మంగళవారం 26 మే 2026 | సంపుటి: 19 | సంచిక: 79 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: దశమి - 29:13:24 వరకు నక్షత్రంఉత్తరఫల్గుణి - 28:09:21 వరకు కరణంతైతిల - 16:49:06 వరకు, గర - 29:13:24 వరకు పక్షంశుక్ల యోగంవజ్ర - 27:14:28 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఎన్‌టీఏ తీరుపై సుప్రీం అసంతృప్తి

**గత ఘటనల నుంచి గుణపాఠం నేర్చుకోని ఎన్‌టిఎ**
**సుప్రీంకోర్టు ధర్మాసనం అసహనం**
**నీట్ ప్రవేశ పరీక్షాపత్రం లీక్ కేసు..**

న్యూఢిల్లీ,మే25(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా దుమారం రేపిన నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్ని ఆదేశాలు జారీ చేసినా.. గత పేపర్ లీక్ ఘటనల నుంచి నేషనల్ టెస్టింగ్

మిగతా1 2లో..

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట

**రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి ఒప్పందం**

హైదరాబాద్,మే25(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రైలుకు భారీ ఆర్థిక ఊరట చేకూరింది. ఇండియన్ రైల్వే ఫెనాన్స్ కార్పొరేషన్‌తో (ఐఆర్ఎఫ్‌సీ) హైదరాబాద్ మెట్రో కీలక రీఫైనాన్సింగ్ ఒప్పందం కుదుర్చుకుంది. రూ.13,600 కోట్ల రుణ సదుపాయానికి సంబంధించిన ఈ ఒప్పందంపై సోమవారం

మిగతా 2లో..

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

- ఆదానీ, అంబానీలను మించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- మహిళా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక మార్కెట్లు
- సోలార్ పవర్, పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ఎదగాలి
- రుణపరిమితి రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నాం
- రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఏర్పాటుకు సహకారం
- మహిళా సంఘాలతో నేరుగా మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి
- వర్చువల్‌గా 8వేల స్వయం సహాయక భవనాలకు శంకుస్థాపన



హైదరాబాద్,మే25(ప్రజాజ్యోతి): తెలంగాణ ఆడబిడ్డల ఆశీస్సులతోనే ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ అల్టిమేట్ టార్గెట్ అని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. వారు ఆర్థికంగా ఎదిగి ఆదానీ, అంబానీలను మించాలని ఆకాంక్షించారు.
తెలంగాణలో మహిళా సాధికారత, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం మరో చారిత్రాత్మక ఘట్టానికి శ్రీకారం చుట్టింది. ప్రజా పాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల

మిగతా 2లో..

# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

- పలువురికి అవార్డులు అందచేసిన రాష్ట్రపతి
- కార్యక్రమంలో ప్రధాని మోదీ, అమిత్ షాల హాజరు



న్యూఢిల్లీ,మే25(ప్రజాజ్యోతి): భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో సోమవారం పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన ప్రముఖులకు భారత ప్రభుత్వం.. దేశ అత్యున్నత పౌర పురస్కారాలైన పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీలను ప్రదానం చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందికి

మిగతా 12లో..

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

న్యూఢిల్లీ,మే25(ప్రజాజ్యోతి): దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి

మిగతా 12లో..

# ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

- ఈ యేడు మొక్కజొన్న అధికంగా దిగుబడి
- మద్దతు ధరలు పెంచి చేతులు దులుపుకుంటోంది
- కనీసం 30శాతం కూడా ధాన్యం సేకరించడం లేదు
- తెలంగాణలో విద్యారంగం పటిష్టతకు కఠిన చర్యలు
- లెఫ్ట్ నేతలతో భేటీలో సిఎం రేవంత్ వివరణ
- కార్మికుల కనీస వేతనం పెంచడంపై సీపీఐ అభినందన



హైదరాబాద్,మే25(ప్రజాజ్యోతి): కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలు పెంచడమే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. కనీసం 30 శాతం ధాన్యం కూడా సేకరించడం లేదన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర సచివాలయంలో సీపీఎం, సీపీఐ బృందాలు వేర్వేరుగా సీఎంతో సమావేశమయ్యాయి. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో ఆయా పార్టీ నేతలు సీఎం రేవంత్‌తో భేటీ అయ్యారు. సుదీర్ఘ కాలం పెండింగ్‌లో ఉన్న కార్మికుల కనీస వేతనాల పెంపు నిర్ణయం తీసుకోవడంపై నేతలు సీఎం రేవంత్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు, మూసీ ప్రక్షాళన, విద్యారంగ

మిగతా 2లో..

## బీఆర్ఎస్ వచ్చాక 24 గంటల

# తాగునీరిస్తాం

**ప్రతి ఇంటికీ మంచి నీరు అందించి తీరుతాం**

- నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు ఒక్కటూనా కట్టారా
- అలా చూపిస్తే రాజకీయాల నుంచి తప్పకుంటా
- సర్ ప్రక్రియతో జాగ్రత్తగా ప్రజలు ఉండాల్సిందే
- కూకట్‌పల్లి కార్యకర్తల భేటీలో బీఆర్ఎస్ నేత కేటీఆర్





హైదరాబాద్,మే25(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైదరాబాద్ సిటీలో 24 గంటల తాగునీటిని సరఫరా చేస్తామని మాజీమంత్రి కెటిఆర్ అన్నారు. 24 గంటల కరెంట్ ఇచ్చిన తీరుగానే ప్రతి ఇంటికి మంచి నీరు అందిస్తామని స్పష్టం చేశారు. తెలంగాణకు 24 గంటల కరెంట్ ఇచ్చింది కేసీఆరే అని.. హైదరాబాద్ లో 24 గంటల తాగునీరు ఇచ్చేది కూడా కేసీఆరే అని వెల్లడించారు. కాంగ్రెస్ పరిపాలన గురించి అవగాహన ఉంది కాబట్టే నగర ప్రజలు ఒక్క సీటు కూడా ఇవ్వలేదని మాజీ మంత్రి అన్నారు. కూకట్‌పల్లి

మిగతా 12లో..

## పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం

**రెండు రాష్ట్రాల త్రాగునీటి అవసరాలపై కలిసి పోయే విదంగా చర్యలు**
**మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**అంతర్‌రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం**
**రైతాంగం సాగునీటి అవసరాలకు చర్చలలో పూర్తి ప్రాధాన్యత**

హైదరాబాద్,మే25(ప్రజాజ్యోతి): నీటివినియోగంపై ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రెండు రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షణకు అనుకూలంగా ఉండే విధంగా

మిగతా 2లో..

## భూదాన్ భూములు బదిలీ వ్యవహారం

**ఈడీ విచారణకు హాజరైన అమోయ్ కుమార్**

హైదరాబాద్, మే 25(ప్రజాజ్యోతి): భూదాన్ భూముల వ్యవహారంలో ఈడీ దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్ కుమార్.. సోమవారం ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల వ్యవహారంలో మనీ లాండరింగ్ కోణంలో ఐఏఎస్ అధికారిని ఈడీ విచారిస్తోంది.

మిగతా 2లో..

## నేషనల్ హైవే అథారిటీకి దక్కని ఊరట

**రైతులకు మద్దతుగా సుప్రీం తీర్పు**

న్యూఢిల్లీ,మే25(ప్రజాజ్యోతి): భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియాకు సుప్రీం కోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా

మిగతా 2లో..


అంతరాయం లేని బ్యాంకింగ్ సేవల కోసం
**మీ KYCని అప్-టు-డేట్ ఉంచండి**



**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులేమీ లేకుంటే,**
పత్రం/ఆన్‌లైన్ బ్యాంకింగ్/మొబైల్ బ్యాంకింగ్/ఎటిఎం/మీ మొబైల్ నంబర్/ఇమెయిల్ ద్వారా మళ్లీ ఒకసారి KYC కోసం స్వీయ - ప్రకటనను మీ బ్యాంకు లేదా బిజినెస్ కరస్పాండెంన్స్ (బిసి ల) వద్ద సమర్పించండి.

**ఒకవేళ మీ KYC వివరాల్లో మార్పులు జరిగి ఉంటే,**
కొత్తగా మార్పు చేయబడిన వివరాలతో కూడిన ఏదైన ఒక పత్రం యొక్క కాపీని సమర్పించండి అవి: ఆధార్/ఓటరు ఐడి కార్డ్/NREGA జాబ్ కార్డ్ / డ్రైవింగ్ లైసెన్స్ / పాస్‌పోర్ట్ / జాతీయ జనాభా రిజిష్టరు ద్వారా జారీ చేయబడిన పత్రం.




**మీరు మీ సమీప బ్యాంకు శాఖను సందర్శించడం ద్వారా కూడా మీ KYCని అప్-టు-డేట్ చేసుకోవచ్చు.**

మరిన్ని వివరాలకు సందర్శించండి, https://rbikehtahai.rbi.org.in/KYC
అధికారక వాట్సాప్ నంబర్లు 99990 41935 / 99309 91935

జనహితానికై జారీ చేయునది
భారతీయ రిజర్వ్ బ్యాంక్
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

# సంపాదకీయం

## కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్దకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్–జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా. సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్ధాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది. దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించ రాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయల్సిందే. ప్రజల ముందు దోషులగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే. నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి. దేశం కోసం పాటుపడేవారంతా ప్రశ్నించటం నేర్చుకున్నప్పుడే భారత ప్రజాస్వామ్యం బలపడుతుంది. ప్రశ్నించడం మంచిదే అయితే, అనేక అంశాలను ప్రశ్నించడం ఎజెండాగా చేసుకుంటే మంచిది. అంతే తప్ప మరో రాజకీయ పార్టీ సృష్టించిన వేదిక ద్వారా చేయడం మాత్రం సరికాదు.

# కోటి మంది మహిళను కోటీశ్వరులను చేస్తాం

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెక్రటేరియట్ నుంచి వర్చువల్ విధానంలో ఏకంగా 8,000 స్వయం సహాయక మహిళా సంఘాల భవనాలకు ఒకేసారి శంకుస్థాపన చేశారు. ఒకే రోజు ఇంత భారీ స్థాయిలో మహిళా భవనాలకు పునాది రాళ్లు వేయడం దేశంలోనే ఒక సంచలన నిర్ణయమని ముఖ్యమంత్రి అభివర్ణించారు. ఈ ఉన్నత స్థాయి వర్చువల్ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలతో పాటు కీలక అధికారులు, మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం రూపొందించిన భారీ రోడ్‌మ్యాప్‌ను ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి మహిళల పురోగతితోనే ముడిపడి ఉందని నమ్మిన ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడానికి ప్రభుత్వం 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూములను కేటాయించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆడబిడ్డలు ప్రతి గింజకూ జవాబుదారీగా ఉంటారని, అందుకే ఇకపై మిల్లులు, గోడౌన్లలో ధాన్యం స్టాక్స్ పెట్టకుండా, మహిళా సంఘాలే నేరుగా వడ్లు కొనుగోలు చేసి బియ్యాన్ని ప్రభుత్వానికి ఇచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. దీనికోసం సున్నా వడ్డీతో బ్యాంక్ లింకేజీ రుణాలను మంజూరు చేస్తామన్నారు. కార్పొరేట్ మార్కెట్ రంగంలోకి మహిళలను తీసుకెళ్లేందుకు 'మహిళా శక్తి సూపర్ బాజార్ల'ను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం వెల్లడించారు. ఈ సూపర్ బాజార్లలో రాష్ట్ర ప్రభుత్వం కూడా భాగస్వామిగా ఉంటుందని, పట్టణ ప్రాంతాల్లో వీటి ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను చాలా తక్కువ ధరకే లీజుకు ఇస్తామని చెప్పారు. ఇవి దేశంలోనే బెస్ట్ సూపర్ బాజార్లుగా, డీమార్ట్, బిగ్ బాజార్ల కంటే మిన్నగా క్వాలిటీ వస్తువులతో కస్టమర్లను



తమదని సీఎం స్పష్టం చేశారు. సాధారణంగా సోలార్ ఎనర్జీ అంటే అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ దిగ్గజాలు గుర్తొస్తారని, కానీ తెలంగాణలో మహిళా సంఘాల ద్వారానే 1,000 మెగావాట్ల సోలార్ ఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేయిస్తున్నామని వెల్లడించారు. అలాగే రిలయన్స్ వంటి సంస్థలు చేసే పెట్రోల్ బంక్ వ్యాపారాలను సైతం ఇకపై మహిళా స్వయం సహాయక సంఘాల చేతుల్లో పెట్టబోతున్నామన్నారు. మహిళల వ్యాపార సామర్థ్యాన్ని పెంచేందుకు వీలుగా బ్యాంక్ లింకేజీ లోన్ల పరిమితిని రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. ఇప్పటివరకు రూ.60 వేల కోట్ల బ్యాంక్ లింకేజీ లోన్లు అందించామని, సున్నా వడ్డీ రుణాల కోసం ప్రభుత్వం ఇప్పటికే రూ.1,390 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. పెద్ద పెద్ద వ్యాపారులు అప్పులు ఎగ్గొట్టి పారిపోతున్న ఈ రోజుల్లో.. మహిళలు మాత్రం తీసుకున్న ప్రతి రూపాయిని నిక్కచ్చిగా చెల్లిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. మహిళలు కేవలం చిన్న చిన్న వ్యాపారాలకే పరిమితం కాకుండా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం మండలాల్లో రైస్ మిల్లులు, గోడౌన్లు, ప్లాస్టిక్ పార్కులు ఆకట్టుకోవాలని ఆకాంక్షించారు. గత ప్రభుత్వం ఇచ్చిన చీరలు నాణ్యత లేక పంట పొలాల్లో పిట్టలను కొట్టడానికి ఉపయోగపడ్డాయని, కానీ తమ ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ చీరలతో ఆడబిడ్డలు పాలపిట్టల్లా కనిపిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. త్వరలోనే పట్టణ ప్రాంతాల్లో కూడా చిలుక పచ్చ రంగులో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేస్తామన్నారు. మహిళల అభ్యున్నతిని అడ్డుకోవాలని కొందరు కుట్రలు చేసి, ఉచిత బస్సు ప్రయాణం వద్దంటూ రెచ్చగొట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కోసం ఇప్పటివరకు రూ.10 వేల కోట్లను ప్రభుత్వమే సంస్థకు చెల్లించిందని స్పష్టం చేశారు. మహిళలను బస్సులకు యజమానులను చేయాలనే లక్ష్యంతో 1,000 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అ÷–దదెకు ఇచ్చేలా ప్రోత్సహిస్తున్నామని, అందులో భాగంగానే జూన్ 5న పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 553 బస్సులను ప్రారంభించబోతున్నామని సీఎం వివరించారు. ఇదే సమయంలో సొంత చెల్లెళ్లను ఇళ్ల నుంచి వెళ్లగొడుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై ఆయన పరోక్షంగా స్పందిస్తూ, బయటకు వెళ్లగొట్టబడిన చెల్లెలు ఎలా శాపనార్థాలు పెడుతుందో అందరం చూస్తున్నామన్నారు.

## ధాన్యం సేకరణలో సహకరించని కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

అంశాలపైనా వారి మధ్య చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కారణంగా హమాలీలు వారి స్వస్థలాలకు వెళ్లడంతో ఇక్కడ కొరత ఏర్పడిందన్నారు. మరోవైపు ఎండల తీవ్రత కారణంగా మధ్యాహ్నం సమయంలో పని జరగడం లేదని చెప్పారు. ధాన్యం కొనుగోళ్లపై నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి.. మొక్కజొన్నను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. మూసీ నిర్వాసితులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగానే నివాసాలు మంజూరు చేస్తామని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయంలో పార్టీలు రాజకీయం చేయడం తగదన్నారు.

మూసీ పునరుజ్జీవం చేసి అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ కాలుష్యం నల్గొండ జిల్లా ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందని, అక్కడ ఎదురవుతున్న పరిస్థితులను వివరించారు. ప్రభుత్వ విద్యను ప్రక్షాళన చేస్తున్నామని సీఎం చెప్పారు. విద్యా రంగంలో చేపడుతున్న కార్యక్రమాలను ఈ సందర్భంగా వారికి వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని చెబుతూ.. రంగారెడ్డి జిల్లా ఆరుట్ల పాఠశాలను ఒకసారి సందర్శించాలని సీపీఎం నేతలను రేవంత్ కోరారు. నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామని.. దానిలో భాగంగా విద్యార్థులకు నాణ్యమైన బ్రేక్‌ఫాస్ట్, భోజనం అందిస్తున్నామని తెలిపారు.

## ఇప్పటికే 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

**మిగతా ధాన్యం కూడా కొనడానికి ప్రభుత్వం సిద్ధం**
**కేంద్రం తీరుతోనే ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులు**
**బీజేపీ తీరుపై మండిపడ్డ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

ఖమ్మం,మే25(ప్రజాజ్యోతి): దేశంలో అన్నిరకాల పంటలను తమ ప్రభుత్వం మాత్రమే కొనుగోలు చేస్తోందని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. వరిధాన్యం కొనుగోళు ఆలస్యం కావడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వమేనని ధ్వజమెత్తారు. ఇప్పుడు సిగ్గులేకుండా బీజేపీ నేతలు బస్సుయాత్రలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో కనీసం గన్నీ బ్యాగులు తీసుకురాలేని పరిస్థితి ఉందని అన్నారు. కేందప్రభుత్వ దుర్మార్గమైన విధానాల కారణంగానే రైతాంగం కష్టాల్లో ఉన్నారని తెలిపారు. కనీసం డీజిల్ ఇవ్వకపోవటంతో ఎక్కడికక్కడా ధాన్యం రవాణా ఆగిపోయిందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలకు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ధ్వజమెత్తారు. అటు సాగర్ ఆయకట్టు.. ఇటు సీతారామ ఆయకట్టుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కృష్ణా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. పలు సంస్థలను నిర్వీర్యం చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో 12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని.. ఇంకా కొంటామని స్పష్టం చేశారు. సోమవారం యాతాలకుంట టన్నెల్‌ను మంత్రి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్ వద్ద అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందాలనేది తన చిరకాల వాంఛ అని మంత్రి తుమ్మల ఉద్ఘాటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో గోదావరి పరీవాహక ప్రాంతం ఎక్కువ అని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాకు గోదావరి ఆయకట్టు దక్కలేదని చెప్పుకొచ్చారు. తెలంగాణలో చివరి ప్రాంతమైన ఖమ్మానికి గోదావరి జలాలు అందలేదని ప్రస్తావించారు. ఎక్కువ భూభాగం ఎన్నెస్పీ కెనాల్ పైభాగం.. కింద భాగంలో గోదావరి ఉండటంతో నీరు అందలేదని అన్నారు. తాను తెలుగుదేశం పార్టీలో నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసి.. అప్పటి ముఖ్యమంత్రిని.. ఖమ్మానికి గోదావరి జలాలు అందించాలని కోరానని ప్రస్తావించారు. నల్గొండ ఎ÷–లోరైడ్ పీడిత ప్రాంతానికి మాజీ సీఎం ఎన్టీఆర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు అవకాశం ఇచ్చారని తెలిపారు. గోదావరిపై మొట్టమొదట దేవాదుల ప్రారంభించామని చెప్పుకొచ్చారు. గోదావరిపై ఎత్తిపోతల పథకాలకు తప్ప మరో అవకాశం లేదని మంత్రి తుమ్మల తెలిపారు. గోదావరిపై 1998లో దుమ్ముగూడెం ప్రతిపాదన తీసుకువచ్చామని వివరించారు. ఆనాడు దుమ్ముగూడెం వద్ద రాజీవ్ సాగర్ – ఇందిరా సాగర్ వరకు ప్రారంభించిన పంపులు మోటార్లకే పరిమితమయ్యాయని అన్నారు. దుమ్ముగూడెం శ్రీరామచంద్రుడు నడయాడిన ప్రాతంలో సీతారామ ప్రారంభించామని చెప్పుకొచ్చారు. ఆ ప్రభుత్వంలో కేవలం పంప్‌హౌస్ నిర్మాణ పనులకే పరిమితమయ్యాయని అన్నారు. యాతాలకుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు నీరు ఇవ్వబోతున్నామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో ఈ టన్నెల్ పూర్తి చేయడానికి కూడా నిర్ణయం తీసుకోలేదని మంత్రి తుమ్మల అన్నారు. ఇది తన జీవిత ఆశయమని.. లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని సీఎం రేవంత్‌రెడ్డికి చెప్పానని ప్రస్తావించారు. రేవంత్‌రెడ్డి మొదటిసారి రాజీవ్ లింక్ కెనాల్‌కు అనుమతి ఇచ్చారని అన్నారు. ఆరునెలల్లో రాజీవ్ లింక్ కెనాల్ పూర్తి చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి యాతాలకుంట టన్నెల్‌కు అనుమతి ఇచ్చారని వెల్లడించారు. 15 నెలల్లో రెండు కిలోమీటర్ల పొడవు టన్నెల్ నిర్మాణం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. యాతాలకుంట టన్నెల్ పనులు చేపట్టిన ఏజెన్సీ, అధికారులను మంత్రి తుమ్మల అభినందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా గోదావరి జలాలతో సస్యశ్యామలం కాబోతోందని.. ఇది తన రాజకీయ కోరిక అని వ్యాఖ్యానించారు. తనను ఆశీర్వదించిన రైతాంగాన్ని ఆదుకోవాలన్నదే తన ఆశయమని ఉద్ఘాటించారు. ఆగష్టు 15వ తేదీలోగా లైనింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. 35 సంవత్సరాల క్రితమే డొక్కా సీతమ్మ ఆక్విడెక్ట్ కట్టామని ప్రస్తావించారు. రైతుల త్యాగానికి ఫలితంగా నష్టపరిహారం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఒప్పించానని తెలిపారు.

## నేషనల్ హైవే అథారిటీకి దక్కని ఊరట

మొదటిపేజీ తరువాయి..

సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది.దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు.




## ఎన్‌టీఏ తీరుపై సుప్రీం అసంతృప్తి

మొదటిపేజీ తరువాయి..

ఏజెన్సీ ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదని అత్యున్నత న్యాయస్థానం అసహనం వ్యక్తంచేసింది. ఈ వ్యవహారంపై ఎన్‌టీఏతో పాటు కేంద్రం, సీబీఐకి నోటీసులు జారీ చేసింది. ఈ ఏడాది మే 3వ తేదీన దేశవ్యాప్తంగా జరిగిన నీట్ యూజీ 2026 పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం లీకవడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. అంతకుముందు 2024లోనూ ఈ పరీక్ష పేపర్ లీక్ చోటుచేసుకుంది. దీంతో ఏటా ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తోన్న ఎన్‌టీఏపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే వైద్య విద్య ప్రవేశపరీక్ష నిర్వహణ కోసం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీకి బదులుగా ఓ స్వతంత్ర సంస్థను ఏర్పాటుచేయాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. ఎన్‌టీఏ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. 'ఎన్‌టీఏ తమ వైఫల్యాల నుంచి ఎలాంటి పాఠాలు నేర్చుకోకపోవడం విచారకరం. ఈ అంశం గతంలోనూ సుప్రీంకోర్టును చేరింది. అప్పుడు మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేశాం. ఆ కమిటీ కొన్ని ప్రతిపాదనలు చేయగా.. వాటిని ఎన్‌టీఏ అంగీకరించింది. మరి వాటి అమలు కోసం ఎలాంటి చర్యలు చేపట్టారో మేం తెలుసుకోవాలనుకుంటున్నాం. ఆ వివరాలకు సంబంధించి గురువారం లోగా అఫిడవిట్ దాఖలు చేయండని ధర్మాసనం ఎన్‌టీఏను ఆదేశించింది. దీంతో పాటు ఈ పిటిషన్‌పై తమ స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, సీబీఐకి కూడా సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.

## హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక ఊరట

మొదటిపేజీ తరువాయి..

ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎఫ్‌సీ సీఎండీ మనోజ్ కుమార్ దూబే, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావు సమక్షంలో ఈ ఒప్పంద ప్రక్రియ పూర్తయింది. హైదరాబాద్ మెట్రోకు దీర్ఘకాలిక ఆర్థిక బలం చేకూర్చే కీలక అడుగుగా ఈ ఒప్పందాన్ని అధికారులు అభివర్ణించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పట్టణ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సీఎస్ రామకృష్ణ రావు తెలిపారు. హైదరాబాద్ దేశ ఆర్థిక వృద్ధికి కీలక కేంద్రంగా ఎదుగుతోందని, మెట్రో కనెక్టివిటీ విస్తరణతో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రకారం ప్రస్తుతం ఉన్న రుణాలను ర్గీ÷నాన్స్ చేసేందుకు రూ.13,600 కోట్ల రుణం మంజూరు చేయనున్నారు. నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్లు, కమర్షియల్ పేపర్లు, వర్కింగ్ కాపిటల్ ర్గీ÷నాన్సింగ్ కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక చెల్లింపుల విధానంలో ఈ రుణ సదుపాయం ఇవ్వనున్నారు. ర్గీ÷నాన్సింగ్ ద్వారా హైదరాబాద్ మెట్రోపై ఉన్న ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలకు కూడా ఆర్థిక వెసులుబాటు కలగనుంది. మరో కీలక పరిణామంగా, లార్సెన్ అండ్ టూబ్రో నుంచి ఎల్‌అండ్‌టీ మెట్రో రైల్ హైదరాబాద్ లిమిటెడ్ వందశాతం యాజమాన్యం తెలంగాణ ప్రభుత్వానికి బదిలీ కానుంది. దీంతో హైదరాబాద్ మెట్రో రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని ప్రధాన ప్రజా రవాణా ఆస్తిగా మారనుంది. ఈ సందర్భంగా భారత ప్రభుత్వం, ఐఆర్ఎఫ్‌సీ, ఎల్‌అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైలు బృందాలకు సీఎస్ రామకృష్ణరావు కృతజ్ఞతలు తెలిపారు. హైదరాబాద్‌కు సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎస్ స్పష్టం చేశారు.

## భూదాన్ భూమలు బదిలీ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా ఉన్న సమయంలో జరిగిన అక్రమ భూమి బదిలీలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. 2024లో అమోయ్ కుమార్‌ను పలుమార్లు ఈడీ అధికారులు విచారించిన విషయం తెలిసిందే. తాజాగా సోమవారం విచారణకు రావాల్సిందిగా ఐఏఎస్ అధికారికి ఈడీ మరోసారి సమన్లు జారీ చేసింది. మూడు సేల్ డీడ్లు, బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలు అందజేయాలని నోటీసుల్లో పేర్కొంది.

**CHANGE OF NAME**

I, **SHAMSUDDIN S/O JALALUDDIN (old name)** born on 13-12-1977 at Adilabad earlier was Holding Passport No. F2267927 DT: 08-02-2005 hereby changing my Name and henceforth in future I would be known as SHAMSHUDDIN JIWANI S/O JALALUDDIN (new name) HNo. 10-144/9 Adarshnagar, khoja colony, Adilabad -504001 Telangana State.

**DECLARANT.**
**SHAMSHUDDIN JIWANI**
**S/O JALALUDDIN**

**Place: Adilabad**
**Date: 26-05-2026**

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ముక్రా సర్పంచ్

కండువా కప్పి ఆహ్వానించిన
బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



**ఇచ్చోడ, మే 25, (ప్రజా జ్యోతి) :** నేరడిగొండ మండలంలోని క్యాంప్ కార్యాలయంలో ఇ చ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రామ సర్పంచ్ గైక్వాడ్ జైపాల్ బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన తో పాటు కాకడే గజానంద్, కాసాని విష్ణు, గజానంద్, తిరు పతి, అశోక్, సచిన్, ఆకాష్, సంతోష్, దీపక్,రవికాంత్, శ్రీ ధర్, పరశురాం, గంగాధర్, మధుకర్, సాయినాథ్, గంగా ధర్, ప్రకాష్, జ్ఞానేశ్వర్, నా రాయణ, అనిల్ కుమార్, ది నేష్,గోపాల్,సునీల్,మారుతి, ప్రభాకర్,అనిల్ చేరారు. ఈ సందర్భంగా బోథ్ నియోజక వర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ వారికి పార్టీ కండువా కప్పి సా దరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముక్ర (కే) సర్పం చ్ గైక్వాడ్ జైపాల్ మాట్లాడు తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షే మం కోసం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆక ర్షితుడై కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నట్లు తెలిపారు. బోథ్ ని యోజకవర్గంలో ఆడే గజేందర్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోందని, గ్రా మ స్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎ ల్లప్పుడూ ప్రజల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ వుతున్నాయ ని, అదే నమ్మకంతో వివిధ గ్రా మాల ప్రజాప్రతినిధులు, యు వ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్య కులు కళ్ళెం నారాయణ రెడ్డి, బోథ్ మార్కె ట్ డైరెక్టర్ శ్రీరామోజీ నారాయ ణ, నియోజకవర్గ మైనారిటీ చైర్మన్ ముస్తఫా, ఎండిసద్దాం, మురళి గౌడ్, నారాయణ తది తరులు ఉన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి




**నేరడిగొండ, మే 25 (ప్రజా జ్యోతి) :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నేరడిగొండ మండలం రోల్మామడ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పరిధిలో 'జన జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' (డజగు) కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ అభియాన్‌లో భాగంగా "జన భాగీదారి – సబ్సే దూర్ సబ్సే పహలే" (అందరికీ దూరం – అందరికంటే ముందే ఆరోగ్యం) అనే నినాదంతో గిరిజన గ్రామీణ ప్రజల కోసం ప్రత్యేక హెల్త్ ఔట్‌రీచ్ క్యాంప్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తోడ్సం శంకర్, ఉప సర్పంచ్ అర్క నాగేందర్ ముఖ్య అతిథులుగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ హెల్త్ క్యాంప్‌లో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్, ఎస్.సి.ఆర్.పి ప్రకాష్ బాబు, ఏఎన్ఎం పవార్ అమ్మిబాయి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. శిబిరానికి వచ్చిన గ్రామస్తులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రజల ఆరోగ్య సంరక్షణకు వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను పలువురు అభినందించారు.

## న్యాయమైన డిమాండ్ల కోసం చెవిలో పువ్వుతో ఐకెపి వివో ఏ ల నిరసన



**లక్ష్మణ చాంద, మే 25 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రంలో తెలంగాణ ఐకెపి వివో ఏ ల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ సెర్ప్ ఆధ్వర్యంలో లక్ష్మణ చాంద మండల కేంద్రంలో కొనసాగుతున్న నిరవధిక సమ్మె సోమవారం నాటికి 7 వ రోజుకు చేరుకుంది. ఈ రోజున వివోఏలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం చెవిలో పువ్వుతో నిరసన కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఐకెపి వివోఏ రాష్ట్ర కమిటీ సభ్యులు, మండల అధ్యక్షులు నాగుల ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి శ్రమిస్తున్న వివోఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని డిమాండ్ చేశారు. వివో ఏ లకు కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని అలాగే అర్హులైన వివో ఏ లకు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి తక్షణమే హెచ్ ఆర్ పాలసీని వర్తింపచేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన వీఐవోలకు సీసీ లుగా పదోన్నతి కల్పించ డంతో పాటు 20 లక్షల సాధారణ మరియు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. విధులను సక్రమంగా నిర్వహించడానికి ట్యాబ్ మరియు నెట్ సౌకర్యాలు ప్రభుత్వమే సమకూర్చాలని వివోఏల భవిష్యత్తుకు ఇబ్బందికరంగా మారిన 58వ జీవోను తక్షణమే సవరించాలని వారు పట్టుబట్టారు. లేనిపక్షంలో ఈ నిరవధిక సమ్మెను మరింత ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివోఏలు నవీన్, గంగాధర్, దశరథ్, రాజేశ్వర్, సంతోష్, కవిత, అంజలి, రజిత, గోదావరి, మమత, మంజుల, ఉదయ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో కూలి మృతి




**జన్నారం, మే 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం గ్రామానికి చెందిన యాట ఇందయ్య(60) అనే కూలీ వడదెబ్బ తగిలి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం జన్నారం గ్రామానికి చెందిన ఇందయ్య గత రెండు రోజుల క్రితం భవన నిర్మాణ కూలి పనులకు వెళ్లారు. పనులు చేస్తుండగా వడదెబ్బ తగిలి స్పృహ పోయాడని వెంటనే జన్నారంలోని హాస్పిటల్ కు తరలించగా ప్రథమ శిక్షలు చేసిన అనంతరం మెరుగైన వైద్యం కోసం జగిత్యాల హాస్పిటల్ కు తరలించారని అక్కడ చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు తెలిపారు. ఇందయ్యకు భార్య దుబ్బరాజు తో పాటు గంగాధర్, జగన్ అనే కుమారులు ఉన్నారని వీరికి వివాహమైంది అని పేర్కొన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఇందయ్య కుటుంబాన్ని జన్నారం సర్పంచ్ అజ్మీర కళావతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందు నాయక్ లు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

# చెక్కపల్లి కుంట వద్ద గ్రేటర్ పెయింటెడ్ స్నైప్

అత్యంత విశిష్టమైన చిత్తడి నేలల పక్షి జాతి





**జన్నారం, మే 25 (ప్రజాజ్యోతి) :** గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ అనే పక్షి రోస్ట్రాటులిడే కుటుంబానికి చెందిన అత్యంత విశిష్టమైన చిత్తడి నేలల పక్షి జాతి. ఇది భారతదేశం సహా దక్షిణ మరియు ఆగ్నేయ ఆసియాలోని తడిబయళ్ళు, మడులు, చెరువులు మరియు వరి పొలాలలో విస్తరించి కనిపించే అరుదైన నీటిమీద సంచరించే పక్షులలో ఒకటి. ఇటీవల ఈ అందమైన పక్షిని వన్యప్రాణి పరిశోధకుడు మరియు జీవవైవిధ్య సంరక్షకుడు డాక్టర్ వెంకట్ అనగందుల జన్నారం పట్టణ శివారులోని చెక్కపెల్లి కుంట ప్రాంతంలో తన కెమెరాతో బంధించారు. ఆ ప్రాంతంలోని చిన్న చిత్తడి నేలలు, చెరువులు మరియు ముంపు గడ్డి భూములు జీవవైవిధ్య పరిరక్షణలో ఎంత కీలక పాత్ర పోషిస్తున్నాయో మరోసారి స్పష్టమైంది. గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ సాధారణంగా తక్కువ లోతు గల నీటి వనరులు, నీటిమొక్కలు అధికంగా పెరిగిన మడులు, వరి పొలాలు, చెరువుల అంచులు, ముంపు గడ్డి భూములు మరియు కాలానుగుణ జలాశయాలలో నివసిస్తుంది. ఈ జాతి ఎక్కువగా గుబురుగా పెరిగిన గడ్డి మరియు నీటిమొక్కల మధ్య సంచరిస్తూ కనిపిస్తుంది. ఇది అత్యంత రహస్య జీవనశైలిని అనుసరించే పక్షి కావడంతో సాధారణంగా గమనించడం కష్టతరమవుతుంది. ఉదయం వేళల్లో, సాయంత్రం సమయంలో మరియు రాత్రిపూట ఇది అత్యంత చురుకుగా ఉండి, పగటి సమయంలో గడ్డి మధ్య దాగి విశ్రాంతి తీసుకుంటుంది. ఈ పక్షి యొక్క శరీర నిర్మాణం మరియు రంగుల సమన్వయం ప్రకృతిలో అద్భుతమైన అనుకూలతకు ఉదాహరణగా నిలుస్తాయి. ముఖ్యంగా ఈ జాతిలో లింగ ద్విరూపత్వం స్పష్టంగా కనిపిస్తుంది. ఇతర పక్షులకంటే భిన్నంగా, ఆడ పక్షి మగ పక్షికంటే పెద్దదిగా, మరింత ఆకర్షణీయమైన రంగులతో కనిపించడం విశేషం. ఆడ పక్షి ఛాతి భాగంలో గోధుమ, నలుపు మరియు తెలుపు రంగుల సమ్మేళనం ఉండగా, కళ్ల చుట్టూ స్పష్టమైన నమూనాలు కనిపిస్తాయి. మగ పక్షి తక్కువ ప్రకాశవంతమైన రంగులతో కనిపిస్తుంది. ఈ జాతిలో ఆడ పక్షి సంభోగ ప్రవర్తనలో ఆధిపత్య పాత్ర పోషించగా, గుడ్ల పొదిగింపు మరియు పిల్లల సంరక్షణ బాధ్యతలను ప్రధానంగా మగ పక్షి నిర్వహించడం ప్రత్యేక జీవశాస్త్రీయ లక్షణంగా గుర్తించబడింది. గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ ప్రధానంగా మాంసాహార మరియు సర్వాహార లక్షణాలు కలిగిన ఆహారపు అలవాట్లు ప్రదర్శిస్తుంది. ఇది పురుగులు, పురుగుల లార్వాలు, ఎర్త్‌వార్ములు, చిన్న నత్తలు, క్రస్టేషియన్లు, మోలస్కులు, నీటిలో నివసించే చిన్న అకశేరుక జీవులు, విత్తనాలు మరియు ఇతర జల జీవులను ఆహారంగా తీసుకుంటుంది. దీని పొడవైన మరియు సున్నితమైన ముక్కు బురదలో దాగి ఉన్న ఆహారాన్ని గుర్తించడానికి అనుకూలంగా అభివృద్ధి చెందింది. తక్కువ లోతు గల నీటిలో నెమ్మదిగా సంచరిస్తూ బురదలో ముక్కును చొప్పించి ఆహారాన్ని వెతుకుతుంది. పర్యావరణపరంగా ఈ జాతి చిత్తడి నేలల జీవవ్యవస్థలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. పురుగులు, నత్తలు మరియు ఇతర అకశేరుక జీవుల జనాభాను నియంత్రించడం ద్వారా ఆహార శృంఖల సమతౌల్యాన్ని కాపాడటంలో సహకరిస్తుంది.

అదనంగా, ఈ పక్షి ఉనికి ఆరోగ్యకరమైన చిత్తడి నేలల మరియు సమృద్ధిగా ఉన్న జీవవైవిధ్యానికి సూచికగా పరిగణించబడుతుంది. చిత్తడి నేలలలో నీటి నాణ్యత, ఆహార వనరులు మరియు సహజ వృక్ష సంపద సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే ఈ జాతి స్థిరంగా కనిపిస్తుంది. అంతర్జాతీయ ప్రకృతి పరిరక్షణ సంఘం ప్రకారం గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ ప్రస్తుతం "లీస్ట్ కన్సర్న్" వర్గంలో నమోదు చేయబడింది. అయినప్పటికీ స్థానిక స్థాయిలో ఈ జాతి అనేక ముప్పులను ఎదుర్కొంటోంది. ముఖ్యంగా చిత్తడి నేలల విధ్వంసం, చెరువుల ఎండబెట్టడం, వ్యవసాయ విస్తరణ, నీటి కాలుష్యం, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అధిక వినియోగం, మానవ జోక్యం మరియు పట్టణీకరణ కారణంగా ఈ పక్షి నివాస ప్రాంతాలు వేగంగా తగ్గిపోతున్నాయి. దీని వల్ల భవిష్యత్తులో స్థానిక జనాభాపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఈ సందర్భంగా ఐతీ. వెంకట్ మాట్లాడుతూ, "చెక్కపెల్లి కుంట వద్ద గ్రేటర్ పెయింటెడ్ స్నైప్ నమోదు కావడం జన్నారం పరిసర ప్రాంతాలలోని చిన్న చిత్తడి నేలలు, మడులు మరియు చెరువుల పర్యావరణ ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది. ఈ సహజ జలావరణాలను పరిరక్షించడం ద్వారా స్థానిక మరియు వలస పక్షులు మాత్రమే కాకుండా మొత్తం జీవవైవిధ్య వ్యవస్థను కాపాడుకోవచ్చు. చిత్తడి నేలల సంరక్షణ భవిష్యత్ తరాలకు పర్యావరణ భద్రతను అందిస్తుంది" అని పేర్కొన్నారు.

# రైతులు ఆందోళన చెందవద్దు.. ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

– చెన్నూర్‌లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం

– రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి




**మంచిర్యాల, 25, మే (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్ నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈసారి చెన్నూర్ నియోజకవర్గంలో వరి పంట అంచనాలకు మించి అధిక దిగుబడి వచ్చిందని, ప్రస్తుతం కొనసాగుతున్న అకాల వర్షాల నేపథ్యంలో రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడం ద్వారా కొనుగోలు ప్రక్రియ మరింత సులభంగా, వేగంగా పూర్తవుతుందని సూచించారు. చెన్నూర్ ప్రాంతంలో ధాన్యం నిల్వ కోసం గోదాముల సౌకర్యాలను పెంచడంతో పాటు హమాలీల సంఖ్యను కూడా పెంపొందిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న లారీలకు అదనంగా మరో 75 లారీలను కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . జిల్లా కలెక్టర్‌తో పాటు అధికార యంత్రాంగం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తోందని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే వారం రోజుల్లో రైతుల వద్ద ఉన్న ప్రతి గింజ ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు ఆలస్యం చేయకుండా తమ వరి ధాన్యాన్ని సమీప కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని మంత్రి గడ్డం వివేకానంద కోరారు.

# "ప్రజావాణి" దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

– అధికారుల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు – జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, 25, మే (ప్రజాజ్యోతి):** "ప్రజావాణి" కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములులతో కలిసి అర్జిదారుల నుంచి సోమవారం దరఖాస్తులను స్వీకరించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన పొగాకు బుచ్చిబాబు తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం చేపట్టి కొంతమేర పూర్తి చేసి అనివార్య కారణాలతో నిలిపివేయాల్సి వచ్చిందని, నిర్మాణ గడువును పొడిగిస్తూ అనుమతి పత్రం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టణం ఒర్రెగడ్డ ప్రాంతానికి చెందిన బర్ల సుగుణ తన భర్తకు చెందిన ఆస్తిని ఆయన మరణానంతరం పెద్ద కుమారుడు తన పేరిట మార్పు చేసుకునేందుకు కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆస్తి మార్పిడిపై విచారణ జరిపి తమను రక్షించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. నస్పూర్ మండలం సింగాపూర్‌కు చెందిన సల్లూరి పోశమ్మ తన భర్త పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఆయన మరణించారని, ఆ ఇంటిని తన పేరిట మంజూరు చేయాలని అర్జీ సమర్పించారు. హాజీపూర్ మండలం నమ్నూర్ గ్రామానికి చెందిన మద్దెల గట్టయ్య తనకు గుడిపేట శివారులో గల భూమి రెవెన్యూ రికార్డుల్లో తప్పుగా నమోదు అయిందని, దానిని సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణ రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బొల్లం సుజాత తాను ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకోగా ఎల్–1 జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఫేజ్–1, ఫేజ్–2 జాబితాల్లో పేరు రాలేదని, ఇల్లు మంజూరు చేయాలని కోరారు. మంచిర్యాల పట్టణం జాఫర్ నగర్‌కు చెందిన గెరిక దుర్గ తాము పూల వ్యాపారం చేసుకుంటూ జీవిస్తున్నామని, రెండు పడక గదుల ఇండ్లలో లక్కీ డ్రా పద్ధతిలో ఇల్లు వచ్చినప్పటికీ సర్వే నిర్వహించి ఇల్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన మొహమ్మద్ సర్వర్ బి తన భర్త మరణించాడని, పిల్లల పోషణ కోసం ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 91 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అడవి పంది దాడిలో ఒకరికి గాయాలు



**జన్నారం, మే 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన పెంకర్ల మల్లేష్ అనే గొర్ల కాపరి పై అడవి పంది దాడి చేయడంతో గాయాల పాలయ్యారు. గొర్రెలను మేపేందుకు అడవి పక్కకు వెళ్లిన ఆయనపై ఒక్కసారిగా అడవి పంది దాడి చేసి గాయపరిచిందని. పెద్దగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు రావడం వల్ల పంది పారిపోయిందని బాధితుడు తెలిపారు. ఈ దాడిలో మల్లేష్ కుడి కాలు తొడపై తీవ్రంగా గాయమైందని వెంటనే అక్కడ ఉన్నవారు జన్నారంలోని ప్రైవేట్ హాస్పిటల్ తరలించి చికిత్స చేయించారని బాధితుడు మల్లేష్ తెలిపారు. అడవి పంది దాడిలో గాయపడ్డ పెంకర్ల మల్లేష్ కు అటవీశాఖ అధికారులు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని చింతల పల్లె సర్పంచ్ పంజాల సురేష్ గౌడ్ కోరారు.

## జొన్నల కొనుగోలు కేద్రంను సందర్శించిన బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్



**సోనాల, మే 25 (ప్రజాజ్యోతి) :** సొనాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ,భోత్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ సందర్శించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల తరుపున అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కొంచెము కూడా జొన్న పంట కొనుగోళ్ళు జరపకుండా, మొత్తం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతతో రైతుల నుంచి కొనుగోళ్లు చేస్తుందని తెలిపారు. ఇక్కడేమైనా సమస్యలు ఉంటే సంబందిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరక్టర్లు జుంగాల బోజన్న, మునేశ్వర్ సోమన్నలు, సోనాల మండల కన్వీనర్ గాజుల పోతన్న, సీనియర్ నాయకులు గుడాల శేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బిందుజా సుధీర్ రెడ్డి మార్కెట్ చైర్మన్‌ను శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పొన్కల్‌లో కరీంనగర్ డైరీ పార్లర్ ప్రారంభం



**మామడ మే 26 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పొన్కల్ గ్రామంలో నూత నంగా ఏర్పాటుచేసిన కరీంనగర్ డైరీ పార్లర్‌ను డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వర్ రావు సోమవారం ప్రారంభించారు. వినియోదారులకు స్వచ్ఛమైన పాల ఉత్పత్తులను వినియోగదారులకు అందించడంలో కరీంనగర్ డైరీ ఎల్లప్పుడూ ముందుంటుందని కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావు అన్నారు. నాణ్యమైన పాల ఉత్పత్తులను గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరింత చేరువ చేయడమే డైరీ లక్ష్యమని తెలిపారు. పాల ఉత్పత్తుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటున్నామని పేర్కొన్నారు. రైతులు, వినియోగదారులకు ప్రయోజనం చేకూరేలా డైరీ సేవలను విస్తరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ చైర్మన్ చెలిమెడ రాజేశ్వరరావుతో పాటు జగిత్యాల మేనేజర్ లక్ష్మీపతి, సెల్స్ ఏజీఎం విష్ణు, సూపర్‌వైజర్లు రమేష్, చందు, పార్లర్ నిర్వాహకుడు సిలివేరి రాజన్న, గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మీ రాజారెడ్డి, ఎలిగేటి వంశీ కృష్ణ నేత, కొండ్ర రాజా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ట్రాన్స్ఫార్మర్ అమర్చాలని విద్యుత్ శాఖ ఏఈకి వినతి



**జన్నారం,మే25(ప్రజాజ్యోతి) :** జన్నారం మండలం కలమడుగు గ్రామంలోని 8వ వార్డుకు చెందిన పలువురు తమ వార్డులో లో వోల్టేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,కావున అదనపు సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ అమర్చాలని కోరుతూ సోమవారం రోజున విద్యుత్ శాఖ ఏఈ కి వినతిపత్రం అందజేశారు. ఎనిమిదవ బార్డులో ఉన్న కోడూరి భూమన్న నివాసం వద్ద ఉన్న సింగిల్ పేస్ ట్రాన్స్ఫార్మర్ ఓవర్లోడ్ కారణంతో తరచూ ఫీజులు కొట్టేయడం కేబుల్స్ కాలిపోవడం జరుగుతుందని ఇట్టి విషయంపై కలమడుగు గ్రామ పాలకమండలికి ఫిర్యాదు చేసినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపడం లేదని అన్నారు. కావున అదనపు సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్ అమర్చి మా బాధలు తీర్చాలని కోరారు. అలాగే విద్యుత్ తీగలు డ్యామేజ్ ఉన్న స్థానంలో కొత్తవి అమర్చాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో ఎనిమిదవ వార్డు సభ్యుడు ఎల్కుసి సత్తన్న, లక్ష్మణ్, నరేష్, గోపాల్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు టోపీలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన సర్పంచ్



**జన్నారం, మే 25 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు సోమవారం రోజున పొనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ టోపీలు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న ఎండలపట్ల జాగ్రత్తలు వహించాలని, వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కు భూమేష్, ఉప సర్పంచ్ అప్పాల జలపతి,వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా, బిల్ కలెక్టర్ అనిల్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణికి 99 ఫిర్యాదులు

గద్వాల మే 25(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యత నిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 99





ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ (రెవెన్యూ)తో పాటు,అదనపు కలెక్టర్ నర్సింగరావు,భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ,కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.కాగా,ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పోషకాహారంతో ఆరోగ్యాన్ని పెంపొందించుకోండి

జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి : అదనపు కలెక్టర్ వినోద్ కుమార్

వనపర్తి ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి):
పోషకాహార పదార్థాలను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడీఓసీలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మహిళా వారోత్సవాల తొలి రోజు పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, స్థానికంగా



లభ్యమయ్యే తక్కువ ఖర్చుతో కూడిన పోషకాహార పదార్థాలు, వంటకాల ప్రదర్శన ద్వారా ప్రజల్లో ఆహార వైవిధ్యంపై అవగాహన కల్పించామని చెప్పారు. "జంక్ ఫుడ్‌కు నో చెప్పండి" అనే అంశంపై ప్రత్యేక చైతన్య కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. చిన్నపిల్లలు, యువత ఆరోగ్యాలను దెబ్బతీస్తున్న జంక్ ఫుడ్ సంస్కృతికి దూరంగా ఉండి, ప్రకృతిసిద్ధమైన ఆహారానికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు రక్తహీనత (అనీమియా) నిర్ధారణ కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలు, బాలింతలు, గర్భిణీలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

– అధికారులకు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం

వనపర్తి, మే 25 (ప్రజాజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్



ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సూర్యప్రకాశ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిరుపతయ్యతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ ఫిర్యాదులను పరిష్కరించి సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించడంతో పాటు ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. తమ శాఖ పరిధిలో లేని అంశాలను సంబంధిత శాఖలకు పంపించాలని, పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రజావాణిలో 53, ఆర్డీవో కార్యాలయంలో 6 దరఖాస్తులు అందాయని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

ముసాపేట్, మే 25 ( ప్రజా జ్యోతి ): ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో భాగంగా మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. సోమవారం ముసాపేట్ మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద మహిళా శక్తి పథకం కింద మంజూరైన ఆర్టీసీ బస్సును జిల్లా కలెక్టర్, ఎస్పీతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 25 నుండి మే 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా మహిళా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక,





రాజకీయ సాధికారతను పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా, సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహిళలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు వంటి రంగాల్లో యాజమాన్య అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. కొత్తకోట మండలం మీరాస్పల్లి వద్ద మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ వెయ్యి బస్సులకు మహిళలను యజమానులుగా చేసినట్లు పేర్కొన్నారు. వడ్డీ లేని రుణాలు, సోలార్ యూనిట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసిందని విమర్శించిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, రూ.2 లక్షల రుణమాఫీ, బోనస్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను ప్రపంచంతో పోటీపడే రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ప్రజల ఆశీస్సులు, ఆదరణ తమ ప్రభుత్వానికి కొనసాగాలని కోరారు.

# సమతుల్య పోషకాహారంతోనే ఆరోగ్యం:అదనపు కలెక్టర్ నర్సింగరావు

★ మహిళా వారోత్సవాల్లో పోషకాహారంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం

గద్వాల మే 25(ప్రజా జ్యోతి ప్రతినిధి):
ప్రతి ఒక్కరూ సమతుల పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని,ఆహారంలో చిరుధాన్యాలను







ఎక్కువగా వినియోగించాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్‌లో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల్లో సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో పోషకాహారంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు,బాలింతలు,గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు.అధికంగా ప్రాసెస్ చేసిన ఆహార పదార్థాలు,ఎక్కువ కొవ్వు,చక్కెర, ఉప్పు,నూనెలు కలిగిన ఆహారాన్ని తగ్గించాలని సూచించారు.రోజూ తగినంత నీరు తాగాలని,కృత్రిమ శీతల పానీయాల బదులుగా మజ్జిగ,కొబ్బరి నీరు,నిమ్మరసం వంటి ఆరోగ్యకరమైన పానీయాలను తీసుకోవాలని చెప్పారు.శరీరానికి తగినంత ఎండ తగిలితే అవసరమైన విటమిన్–డి లభిస్తుందని,రోజుకు కనీసం ఎనిమిది గంటల నిద్ర అవసరమని తెలిపారు.మొబైల్ ఫోన్లు,టీవీల వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. ఆరోగ్యంగా ఉండేందుకు యోగ,వ్యాయామం,క్రీడలు కూడా దోహదపడతాయని పేర్కొన్నారు.అనంతరం పోషణ ప్రతిజ్ఞ చేయించి,కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శనను తిలకించారు.ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో భూపాల్ రెడ్డి,జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునంద,పలువురు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

ఇందిరా మహిళా శక్తితో మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలి

మహిళా వారోత్సవాల్లో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి):
ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలు సంపద సృష్టికర్తలుగా మారి ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. సోమవారం కొత్తకోట మండలం విలియంకొండ గ్రామ శివారులో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక మహిళా శక్తి వారోత్సవాల్లో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా





33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, ఇద్దరికి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులు నిర్వహించే స్థాయికి మహిళలను తీసుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇండ్లు, ప్రమాద బీమా, ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. మహిళలు వ్యాపారాలపై ఆసక్తి చూపితే ప్రభుత్వం శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీని బలోపేతమే లక్ష్యంగా జనసైనికులు

జనసేన పార్టీ ప్రతి ఒక్కరిని గుర్తిస్తుంది: డాక్టర్ మణికంఠ గౌడ్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, మే 25 (ప్రజా జ్యోతి):
జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు వచ్చి గ్రామగామాన పార్టీని బలోపేతం చేసేందుకు స్వచ్ఛందంగా యువకులు పెద్దలు పార్టీలోకి చేరడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ రాష్ట్ర జనసే



నపార్టీ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యుల డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని క్రిష్ణా మండలం గూడెబల్లూర్ గ్రామంలో గూడెబల్లూర్ గ్రామ జనసేనపార్టీ నాయకులు జి.ఆంజనేయులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ బలపేతం చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా మఖ్తల్ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ,తెలంగాణ రాష్ట్ర జనసేనపార్టీ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యుల డాక్టర్ మణికంఠ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గుడెబల్లూరు గ్రామానికి చెందిన యువకులు పెద్దలు వివిధ పార్టీల నాయకులు స్వచ్ఛందంగా జనసేన పార్టీలో చేరగా వారికి డాక్టర్ మణికంఠ గౌడ్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ మాట్లాడుతూ ఈ ప్రాంత పార్టీ కాదని కొందరు హేళన చేసినప్పటికీ కూడా జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి గ్రామ గ్రామాన యువకులు పెద్దలు స్వచ్ఛందంగా పార్టీలోకి చేరుతున్నారని తెలిపారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు దమ్ము ఉండాలి కానీ ఆ పార్టీ ఈ పార్టీ అనడం ఏంటో విచిత్రంగా ఉందని ఆయన మండిపడ్డారు. పేద బడుగు బలమైన ప్రజలకు అండగా నిలుస్తూ సనాతన ధర్మాన్ని కాపాడుతూ ముందుకు వెళ్తున్న తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడిచేందుకు గ్రామ గ్రామాన యువకులు పార్టీలోకి చేరుతుండడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధనతో తమ పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామ గ్రామాన ప్రజల ముందుకు వెళుతూ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. గత స్థానిక సంస్థల, మున్సిపాలిటీ ఎన్నికల్లో నారాయణపేట జిల్లాలో తమ పార్టీ కొన్ని స్థానాల్లో పోటీ చేసి ప్రజలకు దగ్గర అయిందని, ఇకపై ప్రభుత్వ పనితీరుపై ప్రశ్నించడంతోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం జనసైనికులు పోరాటం చేస్తారని తెలిపారు. జనసేన పార్టీ ఆశయాలు నచ్చి పార్టీని బలవృతం చేసేందుకు గ్రామ గ్రామాన పార్టీలోకి చేరుతున్న



ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ రాజకీయ భవిష్యత్తు కనిపిస్తుందన్నారు. గ్రామ గ్రామాన జనసేన పార్టీ బలోపేతం కావాలంటే యువత ముందుకు రావాలని క్రమశిక్షణ, సేవాభావం, ప్రజల సమస్యలపై అవగాహనతో పార్టీ సిద్ధాంతాలను బూత్ స్థాయి వరకు తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని ఎప్పటి నుంచో సమాజ సేవ, పారదర్శక రాజకీయాలు, యువతకు అవకాశాలు, రైతుల సంక్షేమం, మహిళల భద్రత, నిరుద్యోగ సమస్యల పరిష్కారం వంటి అంశాలపై పవన్ కళ్యాణ్ పోరాటం చేస్తున్నారు. కావున మనం కూడా ఆయన అడుగు జాడలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ జనసైనికులు ఎండి షోఫి,రమేష్,హనుమంతు,రామన్ గౌడ్ గౌడి బాల్ రాజ్ రెడ్డి,బాదేపల్లి నరేష్ గౌడ్, బొంబాయి రామచందర్,బుడ్డపోల రాహుల్,పి.వెంకటేష్,జి.రవి,చెట్టే నారాయణ,బాలకృష్ణ,బొల్ల నర్సిములు, చంద్రప్ప,బి.సుమంత్,బుడ్డపోల లక్ష్మణ్,వి మారెప్ప,హిందూపూర్ తాయప్ప,జే నగేష్,బాలప్ప,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై వేగవంతమైన స్పందన

– బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, మే 25 ( ప్రజా జ్యోతి బ్యూరో ):
మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ దరావత్ జానకి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వయంగా స్వీకరించి పరిశీలించారు. కుటుంబ వివాదాలు, భూ సమస్యలు, ఆర్థిక మోసాలు, సైబర్ నేరాలు తదితర అంశాలకు సంబంధించిన పలువురు బాధితుల వినతులను ఓర్పుతో విన్న ఎస్పీ, సంబంధిత పోలీస్ అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించడం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా



విచారించి చట్టపరమైన చర్యల ద్వారా బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి అధికారి ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ స్పందనాత్మకంగా పనిచేయాలని సూచించారు. మహిళలు, వృద్ధులు మరియు సైబర్ మోసాలకు గురైన బాధితుల ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రతి శిశువు ఆరోగ్య రక్షణే లక్ష్యం

- సీడీపీఓ స్వరూప



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి :** మండలంలోని ముల్కనూరులో రెండో అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం "ప్రజా పాలన--90 రోజుల కార్యక్రమం" లో భాగంగా పోషకాహార మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ స్వరూప మాట్లాడుతూ గర్భధారణ దశ నుంచే శిశువుకు అవసరమైన పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం సమతుల్య ఆహారం అందిస్తూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. ప్రతి తల్లి పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ వహించి పోషకాహార లోపం రాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదలపై అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేస్తూ అవసరమైన సూచనలు అందిస్తున్నారని చెప్పారు. తల్లి పాలు చిన్నారులకు ఉత్తమ ఆహారమని, సమయానికి టీకాలు వేయించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని వివరించారు. గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అంగన్‌వాడీ సేవలను మరింత బలోపేతం చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ముల్కనూర్ పీహెచ్‌సీ వైద్యురాలు జ్యోత్స్న, సూపర్వైజర్ అనిత, ఏఎన్ఎం కళ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రామప్పలో భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణి





**వెంకటాపూర్ మే 25 (ప్రజా జ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో సరస్వతి అంత్య పుష్కర భక్తులకు సోమవారం ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని రామప్ప దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఇమ్మడి భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈఓ భాస్కర్ మాట్లాడుతూ.. కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి అంత్య పుష్కరాలకు వెల్తున్న భక్తులు తిరుగు ప్రయాణంలో రామప్పను సందర్శించే అవకాశం ఉన్నందున,భక్తులకు విజయ వాడ పట్టాణానికి చెందిన కోనేటి ఏడుకొండలు - దుర్గశ్రీలక్ష్మి దంపతులు దాతగా పంపిణి చేయడం అబినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ శర్మ,ఉమాశంకర్,ఆలయ సిబ్బంది సంతోష్,దామోదర్, రత్న కుమారి,టూరిస్ట్ గైడ్ విజయ్ కుమార్,టూరిస్ట్ పోలిసులు శ్రీనివాస్,అరుణ్, పురావస్తు శాఖ,గార్డెన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో బీసీలకు అవకాశం

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన బీసీ నేత డ్యాగల శ్రీనివాస్



**నర్సంపేట మే 25 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) కమిటీలో బీసీలను గుర్తించి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి డైరెక్టర్లుగా 7 గురికి అవకాశం కల్పించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఎమ్మెల్యేకు అభినందనలతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. డైరెక్టర్లుగా అవకాశం పొందిన లక్కర్సు రమేష్ (నర్సంపేట), కీసరి వెంకటేశ్వర్లు(నర్సంపేట), కొలిపాక రాజయ్య(కమ్మపెల్లి), జినుకల సంపత్(రామారం), దామెర రవీందర్(ఆకుల తండ) మహిళా డైరెక్టర్లు కత్తి చైతన్య,(లక్నెపెల్లి), దోని కీర్తన, (నర్సంపేట) లకు డ్యాగల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్,పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్,మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, శీరంశెట్టి రాజేందర్ పెరక తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రసాయనిక ఎరువులకు ప్రత్యామ్నాయంగా పచ్చి రొట్ట ఎరువులు వాడాలి

పచ్చి రొట్ట విత్తనాలు పంపిణీ చేసిన
మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి





**రాయపర్తి మే 25 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 50% రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలను మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నత్రజని (యూరియా) వాడకానికి ప్రత్యామ్నాయంగా ప్రతి రైతు పచ్చి రొట్ట విత్తనాలు ఉపయోగించుకోవాలన్నారు. ఈ విత్తనాలు చల్లుకొని నేల ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారి వీరభద్రం మాట్లాడుతూ వరి, మాగానులలో ఎకరానికి 12 కిలోల చొప్పున తొలకరి వర్షాలకు జీలుగా విత్తనాలు చల్లి 40 నుంచి 45 రోజులకు పూతదశకు ముందు భూమిలో కలిపి దున్నుకుంటే నేలకు పచ్చిరొట్ట అందుతుందన్నారు. ఈ క్రమంలో 20 నుంచి 50% వరకు నత్రజని సంబంధిత రసాయనిక వాడకం తగ్గించుకొని, నేల ఆరోగ్యం, పర్యావరణంరక్షించబడుతుందన్నారు. నేల చవుడు కాకుండా భూమి గుల్ల బారి, మిత్ర కీటకాల సంఖ్య పరిరక్షించ బడుతుందన్నారు. కార్యక్రమంలో ఏంఏఓ గుమ్మడి వీరభద్రం , ఏఈఓ సాయి, క్రాంతికుమార్, మనస్విని, మహబూబ్నగర్ సర్పంచ్, రైతులు తదితరులు పాల్గోన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2026" అవార్డు ప్రదానం

- సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి రాష్ట్ర స్థాయి గౌరవం
- ప్రజాసేవకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక పురస్కారం - రవీంద్రభారతిలో హర్షధ్వానాల మధ్య అవార్డు స్వీకారం
- కమిటీ సభ్యుల కృషికి దక్కిన గౌరవం : డాక్టర్ చంటి ముదిరాజ్






**హనుమకొండ మే 25 (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా జరిగిన ఘన అవార్డుల ప్రదానోత్సవంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ( ఎస్ హెచ్ సి ఎస్ సి)కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ప్రతిష్టాత్మక "బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ - 2026" పురస్కారాన్ని అందజేసింది.సమాజంలో సమాచార హక్కు చట్టం-2005 అమలు, పౌర హక్కుల పరిరక్షణ, పారదర్శకత కోసం నిరంతరం కృషి చేస్తున్నందుకు ఈ గౌరవం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి తదితరులు ఈ అవార్డును స్వీకరించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ, రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో హాజరై ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.అవార్డు అందుకున్న అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం హర్షధ్వానాలతో మార్మోగింది.ఈ సందర్భంగా డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, "ఈ అవార్డు సమాజంలో మనం తీసుకొస్తున్న మార్పుకు, ప్రజాసేవ పట్ల మన నిబద్ధతకు దక్కిన గౌరవం. కమిటీ సభ్యులందరి కృషి వల్లే ఈ ప్రతిష్టాత్మక పురస్కారం సాధ్యమైంది. భవిష్యత్తులో మరింత బాధ్యతతో ప్రజాసేవలో ముందుకు సాగుతాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య, బోగం విష్ణు, ముచ్చర్ల మల్లేష్, మూల జితేందర్ రెడ్డి, గుడ్డేటి ప్రవీణ్, దీపక్ కులకర్ణి, శ్రవణ్, రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విజయవంతంగా ముగిసిన సమ్మర్ క్యాంప్

- సమ్మర్ క్యాంపు ద్వారా విద్యార్థులలో,ఆత్మవిశ్వాసంక్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందించారు
- సర్పంచ్ రాయిని యాకన్న కొండూరు



**రాయపర్తి మే 25 ప్రజాజ్యోతి :** పీఎం శ్రీ జడ్పీ హెచ్ ఎస్ కొండూరు పాఠశాల యందు ఈనెల 11 5 2026 నుండి నేటి. వరకు 15 రోజుల సమ్మర్ క్యాంపు విజయవంతంగా ముగిసినది. విద్యార్థులలో సృజనాత్మకత, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం మరియు సాంస్కృతిక విలువలను పెంపొందించేం దుకు నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు కార్య క్రమం ఎంతో వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ రాయిని యాకన్న, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ అబేధాబేగం విశిష్ట అతిథిగా, గన్నారం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీలత అతిథిలుగా విచ్చేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సృజనాత్మకత, జట్టు భావనను పెంపొం దించుకున్నారని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సర్పంచ్ రాయిని యాకన్న తెలిపారు. విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఈముగింపు కార్యక్రమంనకు ప్రధానోపాధ్యాయులు కొణతం పద్మలత అధ్యక్షత వహించగా రాయిని యాకన్న సర్పంచ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ విజయవంతం కావడానికి కృషి చేసిన ఉపాధ్యాయులు, ఇన్స్ట్రక్టర్లు రాజు, రాకేష్, సాంబయ్య రమేష్‌కు హృదయపూ ర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, వివిఆర్ ఆచార్య రఘు సత్య నారాయణ, నాగ రాజు,శ్యామ్ సుందర్, భోజ్యా నాయక్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ పుర ప్రముఖులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పుష్కర స్నానాలతో పులకించిన భక్తులు










- ఐదవ రోజు భక్తులతో కిక్కిరిసిన పుష్కర ఘాట్లు

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి) :**
సరస్వతి అంత్య పుష్కరాల ఐదో రోజు కాళేశ్వరానికి భక్తులు భారీ సంఖ్యలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పుణ్యనదిలో పవిత్ర స్నానాలు ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుష్కర ఘాట్ల వద్ద భక్తుల రద్దీ కొనసాగుతున్నప్ప టికీ, ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. భక్తులకు తాగునీరు, శానిటేషన్, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

అలాగే భక్తులు సహకరించి, అధికారులు సూచనలు పాటిస్తూ పుష్కర స్నానాలు నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏదేని అస్వస్థతకు గురైతే వెంటనే 108, అత్యవసర వైద్య సేవల కేంద్రాల్లో వైద్య సేవలు తీసుకోవాలని తెలిపారు.

# స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

- రక్తహీనత నివారణకు మహిళలు ముందుకు రావాలి
- కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి




**వరంగల్ సిటీ, మే 25(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నగరంలోని చింతల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీలు, మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి శిబిరాన్ని పరిశీలించి మహిళలకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ప్రతి మహిళ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధులు నిర్ధారణ అయితే వెంటనే తగిన చికిత్సలు తీసుకోవాలని సూచించారు. స్త్రీలలో రక్తహీనత అధికంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళ తన ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే కుటుంబం ఆరోగ్యంగా, ఆర్థికంగా బలంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జిల్లాలో ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న "ఆరోగ్య మహిళ క్లినిక్" సేవలను మహిళలు వినియోగించుకోవాలని కోరారు. రక్తహీనత, సంక్రమిత మరియు అసంక్రమిత వ్యాధులు, ఒబిసిటీ, గర్భసంబంధిత సమస్యలకు సంబంధించి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహా మేరకు చికిత్సలు పొందాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మహిళల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీడబ్ల్యూఓ అధికారులు, వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణిలో 103 ఫిర్యాదులు స్వీకరణ
- అధికారులకు అదనపు కమిషనర్ చంద్రశేఖర్ ఆదేశాలు



**వరంగల్ సిటీ, మే 25(ప్రజాజ్యోతి) :** నగర ప్రజల నుంచి అందుతున్న ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమిషనర్ చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన "ప్రజావాణి" (గ్రీవెన్స్) కార్యక్రమంలో అదనపు కమిషనర్‌తో పాటు వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. నగర ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన వినతులను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ఈ సందర్భంగా మొత్తం 103 ఫిర్యాదులు స్వీకరించగా వాటిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి 48, ఇంజనీరింగ్ శాఖకు 32, రెవెన్యూ శాఖకు 9, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగానికి 10, నీటి సరఫరా విభాగానికి 4 ఫిర్యాదులు నమోదయ్యాయి. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని చంద్రశేఖర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఫిర్యాదుపై సమగ్రంగా స్పందించి త్వరితగతిన పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శంకర్ లింగం, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్ రావు, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్‌వో డాక్టర్ రాజేష్, హెచ్‌వో లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పది ఉత్తీర్ణులైన విద్యార్థులకు సన్మానం - సర్పంచ్ సరిత



**భూపాల పల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ సరిత మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో కృషి చేసి మంచి మార్కులు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి స్వాతి, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, వార్డు సభ్యులు తేజస్విని,శ్రావణి, దేవిక, మనక్క, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఏసిపి భీం శర్మ



**రఘునాథపల్లి, మే 25 (ప్రజాజ్యోతి) :** ఆసాంఘిక కార్యక్రమాల పాల్పడితే కఠిన చర్యలు. రౌడీ షీటర్లు సత్ప్రవర్తన కలిగి ఉండాలి. స్టేషన్గన్పూర్ ఏసిపి భీమ్ శర్మ.రఘునాథపల్లి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం. రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని స్టేషన్ ఘన్పూర్ ఏసిపి భీమ్ శర్మ.. రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం రఘునాథపల్లి.. లింగాల గణపురం మండలాల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ మరియు తాసిల్దార్ బైండోవర్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రజల రక్షణతో పాటు వారికి భద్రత కల్పించడం ఆసాంఘిక కార్యక్రమాలను అరికట్టడమే లక్ష్యంగా పోలీసులు ముందున్నారన్నారు. ఎవరైనా ప్రజాజీవానికి భంగం కలిగించిన చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన చర్యలు తప్పని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాకేష్ రెడ్డి. ఎస్సైలు నరేష్ యాదవ్. శ్రవణ్ కుమార్ గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎల్అండ్ టి గెస్ట్ హౌస్ అగ్ని ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మే 25 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామ సమీపంలోని ఎల్ అండ్ టి గెస్ట్ హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, పరిశీలించారు.ఈ సందర్భంగా అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన నష్టం వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ చేపడుతున్నామని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అగ్నిప్రమాదం జరిగినట్లు సమాచారం అందిన వెంటనే మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు తన సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడానికి చర్యలు చేపట్టారని జిల్లా ఎస్పీ సంకీర్త్ అన్నారు.

## యువత అభివృద్ధికి ఆధునిక జిమ్



**భీమదేవరపల్లి మే 25 ప్రజా జ్యోతి :** మండలంలోని ములుకనూరులో ఆధునిక వ్యాయామశాల ఏర్పాటు చేయాలని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కు డా. ఎదులపురం తిరుపతి సోమవారం వినతిపత్రం సమర్పించారు.

హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ అయిన దత్తాత్రేయను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన గ్రామ సమగ్రాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ములుకనూరుకు చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు దివంగత పడాల చంద్రయ్య సేవలను స్మరించుకుంటూ యువత శారీరక, మానసిక వికాసం కోసం ఆయన స్మారకార్థం అత్యాధునిక ప్రభుత్వ వ్యాయామశాల ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరారు. గ్రామాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని దత్తాత్రేయ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## వివోఏలకు గౌరవ వేతనం అందించాలి

### ఊద్యోగ భద్రత, పని భారం తగ్గించాలి

నిడమానూరు, మే25(ప్రజాజ్యోతి): మండలకేంద్రంలో( ఐకేపీ (వివోఏ) లు వారి సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా బిఆర్ఎస్ నిడమానూరు మండల నాయకులు మద్దతు తెలుపుతూ ఆరు గ్యారంటీలతో పాటు ఎలక్షన్స్ లో ఇచ్చిన 420 హామీలు ఏ ఒక్కటి కూడా నేరవేర్చాలని చేతకాని ప్రభుత్వం వెంటనే గద్దె దించాలని డిమాండ్ చేశారు. కార్మిక



చట్టాల ప్రకారం కనీసవేతనం రూ.20 వేలు వివోఏ లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల బీమాతో పాటు ఉద్యోగ భద్రత,పిఎఫ్,ఈఎస్ఐ, సీనియర్ వివోఏ లను సిసి లుగా ప్రమోషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నల్లమోతు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిటిసిలు గన్నేపాక లక్ష్మణ్, కేశబోయిన జాన్నయ్యగౌడ్, ఉట్కూరు సర్పంచ్ సలహా దారుడు నర్సింహ్మా, మాజీ వార్డ్ నెంబర్ యాదగిరెడ్డి, వివోఏ సంఘం మండల అధ్యక్షురాలు ఎస్ కే సఫియా. లలిత, జయమ్మ సునీత, పెద్దమ్మ, మానస,తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు రక్తహీనత రాకుండా ఆహారంపై మహిళలకు అవగాహన

నిడమానూరు, మే25(ప్రజాజ్యోతి): గర్భిణీ రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఆహారంపై మహిళలకు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం,ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్షి లు వివరించారు.సోమవారం 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలోని





ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు రక్త పరీక్షలు చేయించారు . గర్భిణీలకు రక్తహీనత రాకుండా తీసుకోవాల్సిన ఆహారంపై వారికి వివరించారు. పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం తీసుకోవాలన్నారు .వైట్ రైస్ లాంటివి తీసుకుంటే షుగర్ లెవెల్స్ పెరుగుతాయి.అధేవిధంగా చిరుధాన్యాలు,ఇనుము ఉన్న పదార్థాలు,ఎక్కువగా తీసుకోవాలన్నారు .క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సైదా బేగం,సర్పంచ్ శేషరాజు సంధ్య ,డాక్టర్స్ అరవింద్ ,మేరీ స్టెల్లా ,ఏపిఎం శ్రీనివాస్ ,ఏఎన్ఎంలు,ఆశావర్కర్లులు, హాస్పిటల్స్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు సంఘ బంధం సభ్యులు,కిశోర బాలికలు, తదితరులు,పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల పేరుతో రైతుల కు గుదిబండగా మారనున్న విద్యుత్తు

తుంగతుర్తి, మే 25, (ప్రజా జ్యోతి): కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ స్మార్ట్ మీటర్ల ఆర్ డి ఎస్ ఎస్( రివ్యాంపుడ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కిం) ప్రీపెయిడి మీ టర్ల



విధానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాని ప్రయత్నంన్నీ మానుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు.సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... ఈ విధానం వలన లక్షలాది మంది రైతాంగానికి విద్యుత్ అనేది గుదిబండగా మారిపోయే ప్రమాదం ఉందని అన్నారు, వ్యవసాయానికి విద్యుత్ మోటార్ కనెక్షన్ కోసం ఇప్పుడు కల్పిస్తున్న ప్రభుత్వ సబ్సిడి పూర్తిగా ఎత్తి వేసి మొత్తం అయ్యే ఖర్చు రైతుల పై భారం పడుతుందని అన్నారు.ఉచిత విద్యుత్ అనేది రాష్ట్ర ప్రభుత్వం చెప్పకనే రద్దు చేస్తుందని అన్నారు. రెండువందల యూనిట్లు ఫ్రీ గా పొందే గృహ వినియోగ దారులుగా ఉన్న పేద మధ్య తరగతి చెందిన ప్రజలందరూ ముందుగానే డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.గత ముఖ్యమంత్రి గా కేసీఆర్ ఉన్నప్పుడు కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా లొంగకుండా నేను నా రాష్ట్ర రైతాంగానికి మోటార్లవద్ద మీటర్లు బిగించే ది లేదని తెగేసి చెప్పడం జరిగిందని అట్లాంటి నాయకుని ప్రభుత్వాన్ని పోగొట్టుకొని రేవంత్ రెడ్డి మాటలు విని ఓట్లేస్తే ప్రజల. రైతుల పాలిట గుది బండలాగా మారారని విమర్శించారు. ఇలాంటి ప్రజా వ్యతిరేక. రైతు వ్యతిరేఖ విధానాలు అవలంబిస్తున్న కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలకు తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు.రైతులకు ప్రజలకు భారమయ్యే ఆర్ డి ఎస్ ఎస్ కేంద్ర విద్యుత్ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్, గాజుల యాదగిరి, గోపగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

మోత్కూరు, మే 25 (ప్రజా జ్యోతి): రైతులు పండించిన ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం పై కొనుగోలు చేయాల్సిన బాధ్యత ఉందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని విశ్రాంత భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వారం రోజుల్లో రైతుల ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ప్రతిపక్ష నాయకులు చేస్తున్న అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మరని అన్నారు. తెలంగాణ మలిదశ అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ను మహిళా కమిషన్ సభ్యురాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం నియమించి తగిన విధంగా గౌరవించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేతను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా కమిషన్ సభ్యురాలు గా నియమించి బడుగు, బలహీన వర్గాల కు చెందిన వారికి, ఉద్యమకారుల కుటుంబాలకు తగిన ప్రాధాన్యం



కల్పించారని అన్నారు. సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రం ఇవ్వకపోతే అందరూ జీరో లేనని ఆయన వ్యాఖ్యానించారు. ఈనెల 28వ తేదీన మోత్కూరులో జరగాల్సిన శంకరమ్మ సన్మాన కార్యక్రమం 29వ తేదీకి వాయిదా పడిందని తెలిపారు. మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగే శంకరమ్మ సన్మాన కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి 100 మందిని సభకు తీసుకు రావాలని సర్పంచ్ లకు సూచించారు. ఈ కార్యక్రమానికి గిరిజన శాఖ మంత్రి అట్లూరు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న మోత్కూరు – రాజన్న గూడెం రోడ్డును వెంటనే పూర్తి చేయాలని, మోత్కూరు బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆర్ అండ్ బి సి ఈ మోహన్ నాయక్ ను ఫోన్లో సంప్రదించి కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నరసయ్య, మార్కెట్ చైర్పర్సన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పైల సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ గుర్రం లక్ష్మీన రసింహారెడ్డి, పట్టణ కాంగ్రెస్ నాయకులు గుండగోని రామచంద్ర గౌడ్, కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య, కారు పోతుల వెంకన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ ముద్దం జయ శ్రీ,, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పోచం జగన్, ఎండి సమీరుద్దీన్, సర్పంచ్ లు అంతటి భగవంతు, పైల నర్సిరెడ్డి, నాయకులు ఎడ్ల శ్రీనివాస్, అనిత, పోలోజు శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం పాటించిన ఘనత ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిది

### మోత్కూర్ లో జరిగే సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తుంగతుర్తి, మే 25, (ప్రజా జ్యోతి): ఈనెల 29న మోత్కూరులో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులుగా ఎన్నికైన ప్రత్యేక తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకురాలు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మనమరాలు



చిట్యాల స్వాతి, తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్ చారి మాతృమూర్తి శంకరమ్మలకు నిర్వహించే సన్మాన సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం తుంగతుర్తి నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, తెలంగాణ ఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ సన్మాన సభకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హాజరుకానున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సర్పంచులు, నాయకులు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బికోజి,జిల్లా నాయకులు రేగటి రవి, సుంకరి జనార్ధన్,రేగటి వెంకటేష్, పొన్నాల సృజన్ దాసరి శ్రీను, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, మాచర్ల అనిల్, గంగరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువ క్రికెటర్ల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కోదాడ అకాడమీ

### విరాట్ కోహ్లీ స్ఫూర్తితో ముందుకు సాగాలి: డాక్టర్ సురేష్

### రూ.1.50 లక్షల క్రీడా సామాగ్రి పంపిణీ

కోదాడ టౌన్, మే 25(ప్రజా జ్యోతి): యువ క్రికెటర్ల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న కోదాడ అకాడమీ సేవలు అభినందనీయమని డాక్టర్ కొత్తపల్లి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని భవాని నగర్ లో ఉన్న సమ్మర్



క్రికెట్ కోచింగ్ క్యాంపును ఆయన సందర్శించి మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రికెట్ ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోదాడ క్రికెట్ అకాడమీలో నిర్వహిస్తున్న సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్–2026 ఉత్సాహ భరితంగా కొనసాగుతోంది అన్నారు. అనంతరం అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి సురేష్ సుమారు రూ.1.50 లక్షల విలువైన క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు ఘనంగా అందజేశారు కోదాడ ప్రాంతంలో అపారమైన క్రికెట్ ప్రతిభ దాగి ఉందని పేర్కొన్నారు. సరైన శిక్షణ, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే గ్రామీణ ప్రాంతాల నుంచే జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లు తయారవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. యువ క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు.ప్రపంచ క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ ఫిట్నెస్, డిసిప్లిన్ ప్రతి యువ క్రీడాకారుడికి ఆదర్శమని ఆయన పేర్కొన్నారు. క్రీడల్లో రాణించాలంటే ప్రతిభతో పాటు క్రమశిక్షణ, అంకితభావం ఎంతో అవసరమని తెలిపారు.క్యాంప్ విజయవంతంగా నిర్వహించేందుకు విశేష



సహకారం అందించిన నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి సయ్యద్ అమిరుద్దీన్ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు.గత విద్యా సంవత్సరంలో కోదాడ క్రికెట్ అకాడమీకి చెందిన సుమారు 44 మంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం అకాడమీకి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ విజయాల వెనుక అకాడమీ కోచ్ సిద్దిఖ్ కృషి ఎంతో ఉందని కొనియాడారు. అహర్నిశలు శ్రమిస్తూ యువ క్రీడాకారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న ఆయన సేవలు ప్రశంసనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్, డాక్టర్ నందకిషోర్, మెట్టు శంకర్, జబ్బర్, భట్టు కేవల్ పంత్, బుల్లయ్య, రామలింగయ్య తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## న్యాయవాది హత్యకు నిరసనగా... విధులను బహిష్కరించి న్యాయవాదుల నిరసన

మిర్యాలగూడ, మే 25,( ప్రజాజ్యోతి ): హైదరాబాద్లోని మాసబ్ ట్యాంక్ వద్ద సీనియర్ న్యాయవాది



ఖాజా మొయిజుద్దీన్ ని గుర్తుతెలియని వ్యక్తులు వాహనంతో ఢీకొట్టి, ఘోరంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ సోమవారం మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులను పూర్తిగా బహిష్కరించి నిరసన తెలిపారు. ఉదయం కోర్టు ప్రారంభ సమయం నుండి సాయంత్రం వరకు న్యాయవాదులెవ్వరూ విధులకుహాజరుకాకుండా ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు,ప్రధాన కార్యదర్శి జంగిలి ఎల్లయ్యలుమాట్లాడుతూ ఖాజా మొయిజుద్దీన్ అకాల మరియు ఘోర మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఇది ముందస్తు ప్రణాళిక ప్రకారం జరిగిన హత్యగా పోలీసులు ప్రాథమికంగా గుర్తించారని అన్నారు. సమాజంలో న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల రక్షణకే ముప్పు వాటిల్లడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు ఎండి. ఇబ్రహీం,మేక కుమార్ రెడ్డి లు మాట్లాడుతూ న్యాయవాదుల ఆత్మగౌరవాన్ని, ఐక్యతను చాటడానికి ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

న్యాయవాద లోకానికి సరైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. మరణించిన ఖాజా మొయిజుద్దీన్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతు దుమనోధైర్యాన్ని ప్రసాదించాలని బార్ అసోసియేషన్ సభ్యులంతా ప్రార్థించారు. ఈ నిరసన కార్యక్రమంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు,జాయింట్ సెక్రెటరీ రాయారపు భాస్కర్,కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, భూక్యా రమేష్,పెండ్యాల నరసింహారావు,బొంగర్ల నాగరాజు, తడకమళ్ళ రామ రంగారావు,ఎస్ ఆర్ కె ప్రభాకర్, చిలుకూరి శ్యామ్,కంది బండ శ్రీనివాస్,బంటు మోహన్, దొరపల్లి రాములు,బంటు వెంకటేశ్వర్లు,సిహెచ్ వీడి ప్రసాద్,అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, బంటు మోహన్,ఆర్ సతీష్, కార్తీక్,సీనియర్,జూనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటారు.

## భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

నల్గొండ మే 25(ప్రజాజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం భూముల మార్కెట్ విలువల నవీకరణను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను బాధ్యతాయుతంగా నిర్వహించాలని చెప్పారు. సోమవారం ఉదయాదిత్య భవనంలో సబ్ రిస్ట్రార్లు, తహసిల్దార్ లు, ఎంపీడీవో లతో భూముల మార్కెట్ విలువల పై సమీక్ష నిర్వహించారు. జీవో నెం.41 ప్రకారం భూముల మార్కెట్ విలువల (మార్కెట్ వాల్యూ) నవీకరణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అర్బన్,






రూరల్ కేటగిరీలుగా విభజించి ప్రక్రియ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి 1, 2, 3, 4 ఫారమ్ల ఆధారంగా ప్రాంతాల వారీగా రహదారులు, మండల కేంద్రాలు, నియోజక వర్గ పరిధులు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని భూముల విలువలను అంచనా వేస్తున్నట్లు చెప్పారు. ల్యాండ్ విలువలను పరిశీలించి ఆర్డీవో స్థాయిలో అప్లోడ్ చేస్తున్నామని, అనంతరం మార్కెట్ విలువలను ఫైనల్ చేసి కమిటీ ఆమోదానికి పంపనున్నట్లు తెలిపారు. అర్బన్ కమిటీలో అదనపు కలెక్టర్ చైర్మన్గా ఉండగా, మున్సిపల్ కమిషనర్, జెడ్పీసీఈఓ, సబ్–రిజిస్ట్రార్ సభ్యులుగా ఉంటారని చెప్పారు. రూరల్ కమిటీలో ఆర్డీవో చైర్మన్గా, సబ్–రిజిస్ట్రార్, తహసీల్దార్, ఎంపీడీవో సభ్యులుగా వ్యవహరిస్తారని వివరించారు. నాన్–అగ్రికల్చర్ ఫిజికల్ కమిటీలలో ఫారమ్–1, 2లను, అగ్రికల్చర్ కమిటీలలో ఫారమ్–3, 4లను పూర్తి చేయాల్సి ఉంటుందని తెలిపారు. స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల చట్టం ప్రకారం అన్ని వివరాలను సరిచూసుకుని నమోదు చేయాలని సూచించారు. అగ్రికల్చర్ భూములకు కనీస మార్కెట్ విలువ రూ.2.75 లక్షలు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రూ.5 లక్షలు, హెచ్ఎండీఏ పరిధిలో రూ.10 లక్షలు ఉండాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మిర్యాలగూడ ఆర్డిఓ రమణారెడ్డి, దేవరకొండ ఆర్డిఓ ప్రియదర్శిని, సబ్ రిజిస్ట్రార్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి: ముదిరెడ్డి రాజేష్ రెడ్డి

పెన్ పహాడ్ మండలం మే 25 (ప్రజా జ్యోతి): రైతాంగం ముఖ్యంగా సన్న చిన్నకారు రైతులు వారి భూములకు సరైన సాగునీరు వసతి లేక వ్యవసాయంలో తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్న విషయాన్ని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ & టీజీపీసీసీ



ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ రమేష్ రెడ్డి సూచన మేరకు ఈరోజు హైదరాబాద్ లో వేం నరేందర్ రెడ్డి,పార్లమెంట్ సభ్యులు మరియు ముఖ్యమంత్రి సలహాదారు పబ్లిక్ అఫైర్స్ వారి నివాసంలో మండలానికి చెందిన రాష్ట్రకాంగ్రెస్ పార్టీ నాయకులు రాజేష్ ముదిరెడ్డి కలిసి పెన్ పహాడ్ మండల రైతుల దుస్థితిని వివరించి, మండల రైతాంగం ఎదురుకుంటున్న సాగునీటి సమస్య పరిష్కారానికి సాగర్ ఎడమ కాలువ నుండి ఒక లిఫ్ట్ ను మంజూరుచేస్తూ,మండలం లోని రావి చెరువును రిజర్వాయర్ గా మార్చినట్లయితే దాదాపుగా మండల రైతాంగం ఎదురుకుంటున్న సాగునీటి కష్టాలు తీరుతాయని తెలియజేయడముతో ఇట్టి విషయమై సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా రాజేష్ ముదిరెడ్డి మాట్లాడుతూ మండల రైతుల పక్షాన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి,పటేల్ రమేష్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మండల ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కమ్మర్‌పల్లి బస్టాండ్ వద్ద
## మురుగు మట్టి సమస్యను పరిష్కరించాలని వినతి

**కమ్మర్‌పల్లి (ప్రజాజ్యోతి) మే 25:** స్థానిక కమ్మర్‌పల్లి బస్టాండ్ ముందు తీవ్రంగా పేరుకుపోయిన మురుగు మట్టి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్థులు, వ్యాపారులు కోరారు. ఈ మేరకు సోమవారం సర్పంచ్ కొత్తపల్లి హారిక, ఉప సర్పంచ్ అశోక్, పంచాయతీ కార్యదర్శి జమున లకు వినతిపత్రాన్ని అందజేశారు. కమ్మర్‌పల్లి బస్టాండ్ కు ముందు గల దుకాణ సముదాయాల ముందర ఉన్న మురుగుకాల్వ మురికిని నిలిచిపోయినందున, గతంలో జేసీబీ ద్వారా తీసివేయడం జరిగిందన్నారు . అయితే, ఆ కాల్వ మురికిని చాలా ఎత్తుగా తీసి రోడ్డు పక్కనే వేయడం ద్వారా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు . ఆ మురుగు మట్టి నుండి వస్తున్న దుర్వాసన వల్ల బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులు, చుట్టుపక్కల షాపులకు వచ్చే వినియోగదారులు మరియు షాపుల యజమానులు కూర్చోవడానికి కూడా వీల్లేకుండా ఇబ్బంది



పడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని చెప్పారు. అంతేకాకుండా, ఈ మురుగు వల్ల రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున అధికారులు స్పందించి, వెంటనే ఈ మురుగుకాల్వ మురికిని అక్కడి నుండి పూర్తిగా తొలగించి, ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాలని స్థానిక ప్రజలు వినతిపత్రం ద్వారా వేడుకున్నారు. ఈ కార్యక్రమం లో జొన్నల భూపతి, ఆకుల గణేష్, గంగాధర్, ప్రహ్లాద్, భరత్, చంద్రమోహన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## చౌట్‌పల్లిలో సమ్మర్ కోచింగ్ క్లాసుల ముగింపు

**కమ్మర్ పల్లి (ప్రజాజ్యోతి) మే - 25 :** మండలం లోని చౌట్ పల్లి పీఎంశ్రీ పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యార్థులకు నిర్వహించిన 15 రోజుల వేసవి శిక్షణ తరగతులు సోమవారంతో ముగిశాయి. మే 11 నుండి 25 వరకు జరిగిన ఈ శిబిరం ముగింపు వేడుకలకు గ్రామ సర్పంచ్ శ్రీ మెహబూబ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా నైపుణ్యాలను పెంపొందించుకోవడం అభినందనీయమన్నారు. శిక్షణలో నేర్చుకున్న కుట్లు-అల్లికలు, డ్రాయింగ్, స్పోకెన్ ఇంగ్లీష్‌లను భవిష్యత్తులో ఉపయోగించుకోవాలని, అలాగే యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని



పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నేర ఆంధ్రయ్య, ఉప సర్పంచ్ విశాల్, వార్డు మెంబర్ రుక్విత్, ఇంచార్జి హెచ్ఎం కె. శ్రీనివాస్, సీఆర్పీలు బి. అంజయ్య, డి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందల్వాయిలో వివో ఏల నిరదిక సమ్మె

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) మే. 25** ఇందల్వాయి మండల కేంద్రంలోని వివో ఇలా ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివోఏలు నిరహాదిక సమ్మెకు దిగారు ప్రభుత్వం మా సమస్యను పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ









వివో ఏలకు కనీస వేతనం 26వేల ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే తమను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి హెచ్ఆర్ పాలసీ వర్తింప చేయాలని కోరారు. అర్హత కలిగిన డివోఏలకు సిసిలుగా గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వివో ఏళ్లకు 20 లక్షల సాధన ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని.. విధుల నిర్వాణ కోసం ట్యాబ్ నెట్వర్క్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 58 జీవోను సహకరించి తమ హక్కులను పరీక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఈరోజు ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వోకు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవోకు పోలీస్ స్టేషన్ లో ఎస్సై కి మేము నిరాధిక సమ్మెను కొనసాగించేటట్టు చూడాలని వారికి మెమొరండం ఇవ్వడమైనదిఈ కార్యక్రమంలో వివో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి వివో ఏలు పాల్గొన్నారు

### రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి
## గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మీడియా సమావేశం

- కామారెడ్డి పట్టణ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి



**కామారెడ్డి ప్రతినిధి మే 25. (ప్రజాజ్యోతి)** సోమవారం కామారెడ్డి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, కామారెడ్డి మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వేంకట రమణా రెడ్డి సమావేశం నిర్వహించారు. ఆ సమావేశం వెనుక అంతర్యం ఏమిటి.ఎమ్మెల్యేగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి రివ్యూ మీటింగ్ పెడితే బాగుంటుండే. మున్సిపాలిటీ పరిధిలో ఒక ఆరు ఎకరాల ఒక వెంచర్ కు ఛార్జీ తీసుకున్న 3 రోజులకే కమిషనర్ అనుమతులు ఇచ్చారు. అంత తొందరగా ఇవ్వాల్సిన అవసరం ఏముంది. నిజామాబాద్ వ్యక్తులకు చెందిన వ్యక్తుల వెంచర్ కు వుటావుటిన అనుమతులు ఇప్పించి వారితో స్వలాభం పొంది ప్రభుత్వ స్కూళ్లకు బెంచీలు పంపిణీ చేశారు.గత వర్షాకాలంలో భారీ వర్షాలకు కూల్చిన రోడ్డు డివైడర్ లను తిరిగి నిర్మించే పనులు ఎమ్మెల్యే చేయడం లేదు.హిందూ స్మశానవాటిక నిర్మాణానికి అన్ని సంఘాల వారితో మాట్లాడి అభివృద్ధికి నేను కృషి చేస్తుంటే కొంత మంది ఈ మంచి పనికి కొందరు కలిసి రావడం లేదు.ఎవరైతే హిందువుల ఓట్లతో గెలిచినారో వారే ఈ హిందూ శ్మశాన వాటిక నిర్మాణానికి కలిసి నడవడం లేదు.కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రభుత్వ సలహాదారుగా, ఎమ్మెల్యేగా ఉన్నవారు హిందూ శ్మశాన వాటికలో అభివృద్ధికి అడ్డుపడుతున్నారు.పది రోజుల్లో జిల్లా కలెక్టర్ ను కలిసి శ్మశాన వాటిక అభివృద్ధికి అనుమతి ఇవ్వాలని కోరబోతున్న అందుకు మిగతా నాయకులు కలిసి రావాలి, లేదంటే అన్ని కుల సంఘాల నాయకులతో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం.పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో అక్రమ కట్టడాలను అడ్డుకునే స్థితిలో కామారెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులు లేరు.వారం రోజుల్లో పట్టణంలో కట్టిన అక్రమ కట్టడాలను కూల్చకపోతే ఆ కట్టడాల వద్దనే మీడియా సమావేశం పెట్టాల్సి వస్తది. ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలవైపు ఎమ్మెల్యే వెళ్లిన దాఖలాలు లేవు.ఈ కార్యక్రమంలో, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి) ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిడుగు మమత సాయిబాబు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్ కౌన్సిలర్, గడ్డమీది మహేష్, తాటి ప్రసాద్ లావణ్య, క్రీడా అధ్యక్షులు నర్సాగౌడ్,మాజీ కౌన్సిలర్లు, సలీం,చాట్ల వంశీ, రంగ రమేష్ గౌడ్, కామారెడ్డి సేవాదళ్ యూత్ అధ్యక్షులు, నర్సుల మహేష్, బల్ల శ్రీనివాస్, మెహర్ బాబా గౌడ్, అరుణ్, రాహుల్, శశి, ఆకాష్. ఉన్నారు.

### పాలిసెట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి
## ఉత్తమ ర్యాంకులు సాధించిన సత్యశోధక్ విద్యార్థులు

**సిరికొండ ( ప్రజా జ్యోతి )మే 25** తెలంగాణ రాష్ట్ర పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ( టీజీ పాలిసెట్ -- 2026) ఫలితాలలో సత్యశోధక్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని తెలుపుటకు సంతోషిస్తున్నాము. పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఉన్నత సాంకేతిక విద్య వైపు తొలి అడుగుగా భావించే పాలిసెట్ ప్రవేశ పరీక్షలో సత్యశోధక్ పాఠశాలకు చెందిన విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులను సాధించడమైనది. ఎంబైపీసీ విభాగంలో పాఠశాలకు చెందిన పి. నవ్య శ్రీ (630), కె. రోహిత్ (681), పి. సిద్దార్థ్ (5403), బి. జాహ్నవి (5458), బి. భవ్యశ్రీ (6491), డి. శ్రీజ (8347), కె. ప్రీతి (9952), ఈ. లక్ష్మీ సహస్ర (9985), టి. రణధీర్ (10271) ర్యాంకులు సాధించగా, ఎంపీసీ విభాగంలో పాఠశాలకు చెందిన కె. రోహిత్ (1325), పి. నవ్య శ్రీ (1539), సిహెచ్. కృతిక (6224), బి. భావశ్రీ (6295), జి. సంజన (6420), బి. జాహ్నవి (6778), పి. రక్షిత (9338), డి. శ్రీజ (9458), ఈ. లక్ష్మీ సహస్ర (9738), యస్. నిహారిక (9756), డి. మేఘన (10297), పి. సిద్దార్థ్ (10389) ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావంతో కూడిన శిక్షణ మరియు తల్లిదండ్రుల సహకారం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని, విద్యార్థులు సాధిరించిన రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులు పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడంతో పాటు తమ ప్రతిభను సరైన దిశలో వినియోగించుకుంటే భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించగలరని సూచించారు.



జి. సంజన | డి. శ్రీజ | పి. రక్షిత | ఈ. లక్ష్మి సహస్ర | యస్. నిహారిక | కె. ప్రీతి
పి. నవ్యశ్రీ | కె. రోహిత్ | పి. సిద్దార్థ్ | బి. జాహ్నవి | సిహెచ్. కృతిక | బి. భవ్యశ్రీ

## మహిళల అభివృద్ధికి మరో ముందడుగు

- రాఘవపూర్‌లో మహిళ శక్తి భవనం భూమి పూజ
- పాల్గొన్న సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్
- ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రూ.10 లక్షల మంజూరు

**కామారెడ్డి రూరల్, మే 25 (ప్రజా జ్యోతి):** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు దోహదపడే మహిళ శక్తి భవనం నిర్మాణానికి సోమవారం ఘనంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో పండుగ వాతావరణం మధ్య సంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ కార్యక్రమానికి మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి మహిళ సంఘం కోసం రూ.10 లక్షలు మంజూరు కావడంతో గ్రామ మహిళల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాల పెంపు, గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఈ మహిళ శక్తి భవనం నిర్మాణం చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. గ్రామ మహిళలకు సమావేశాలు నిర్వహించేందుకు, శిక్షణా కార్యక్రమాలు చేపట్టేందుకు, పొదుపు సంఘాల



కార్యకలాపాలు నిర్వహించేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా నిలవనుందని పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు, అభివృద్ధికి ఇది ఒక శాశ్వత వేదికగా మారనుందని గ్రామ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధే గ్రామాభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లో ఆర్థిక, సామాజిక మార్పులు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలకు అండగా నిలుస్తూ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. గ్రామంలోని మహిళలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని హామీ ఇచ్చారు.ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ గ్రామంలో మహిళల కోసం ప్రత్యేక భవనం నిర్మాణం కావడం ఎంతో అభినందనీయమని అన్నారు. మహిళా సంఘాల సమావేశాలు, ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇప్పటి వరకు సరైన వసతి లేక ఇబ్బందులు ఎదురయ్యాయని, ఇప్పుడు ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించబోతోందని పేర్కొన్నారు. మహిళలు సంఘటితంగా ముందుకు సాగితే గ్రామాభివృద్ధిలో మరింత కీలక పాత్ర పోషించగలరని తెలిపారు.గ్రామ పంచాయతీ సెక్రెటరీ మాధవి లత మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళల ఉపాధి అవకాశాల పెంపు, స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన కోసం వివిధ శాఖల ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళ శక్తి భవనం గ్రామ మహిళలకు శిక్షణ, అవగాహన, సంఘటిత కార్యకలాపాలకు కేంద్రబిందువుగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు ప్రత్యేక భవనం ఏర్పాటవడం గ్రామ మహిళలందరికీ గర్వకారణమని అన్నారు. మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలకు ఈ భవనం ఎంతో దోహదపడుతుందని, మహిళలు మరింత ఐక్యంగా పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతారని పేర్కొన్నారు.ఏపీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామీణ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఎదిగి కుటుంబాలతో పాటు గ్రామాభివృద్ధికి కూడా తోడ్పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీ శ్రీనివాస్, వీఓఏ లావణ్య, మహిళా సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మహిళా సంఘ సభ్యులు భూమి పూజ విజయవంతంగా నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ మహిళల అభివృద్ధికి ఇది కొత్త ఆరంభమని పేర్కొన్నారు.

## పిఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ తలమడ్లలో సమ్మర్ క్యాంపు ముగింపు

- విద్యార్థుల ప్రతిభకు వేదికగా నిలిచిన 15 రోజుల శిక్షణ శిబిరం యోగా, భరతనాట్యం
- సంప్రదాయ ఆటలతో ఆకట్టుకున్న విద్యార్థులు

**కామారెడ్డి రూరల్, మే 25 (ప్రజా జ్యోతి):** పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తలమడ్లలో నిర్వహించిన 15 రోజుల సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రతిభను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన యోగాసన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతతను ప్రతిబింబించేలా విద్యార్థులు సమిష్టిగా చేసిన యోగా విన్యాసాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగే దుర్గాదేవి తొమ్మిది అవతారాలైన నవదుర్గ రూపాలను ప్రతిబింబిస్తూ విద్యార్థినులు ప్రదర్శించిన భరతనాట్యం కార్యక్రమానికి హాజరైన వారిని మంత్రముగ్ధులను చేసింది. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, సంప్రదాయ కళల సమ్మేళనంగా సాగిన ఈ నృత్య ప్రదర్శనకు ప్రత్యేక ప్రశంసలు లభించాయి.విద్యార్థులలో మేధస్సు, ఆలోచనా శక్తి, చురుకుదనం పెంపొందించే ఉద్దేశంతో నిర్వహించిన చెస్, క్యారం, అష్టచెమ్మ, వానగుంటలు వంటి ఇండోర్ గేమ్స్‌లో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామీణ సంప్రదాయ ఆటలను కొత్త తరం విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా వారి సృజనాత్మకత, జట్టు భావన పెంపొందించేందుకు పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు దొమ్మటి బిక్షపతి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపులు విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక విలువలు, శారీరక దృఢత్వం, మానసిక వికాసం కూడా సమానంగా అవసరమని తెలిపారు. యోగా, భారతీయ



సంప్రదాయ కళలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సమగ్ర అభివృద్ధి సాధిస్తారని అన్నారు.క్యాంపు ద్వారా విద్యార్థులు కొత్త విషయాలు నేర్చుకోవడమే కాకుండా పరస్పర సహకారం, నాయకత్వ లక్షణాలు, సమయపాలన వంటి అంశాలను కూడా అలవర్చుకున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ లక్ష్మీ జగదీశ్వర్, ఉప సర్పంచ్ వెంకట్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ లత, వార్డు సభ్యులు సురేష్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు తీసుకుంటున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు.అలాగే యోగా మాస్టర్ బాల్ లింగం, క్లాసికల్ డాన్సర్ మధు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సాంస్కృతిక ప్రదర్శనలు, ఆటపాటలు, విద్యార్థుల ఉత్సాహంతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు.

## మేడిపల్లిలో మహిళా సంఘ భవనానికి భూమి పూజ

**గాంధారి, మే 25 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని మేడిపల్లి గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పిట్ల రోజా-సుధాకర్ హాజరై శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి మహిళా సంఘ భవనం ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళా సంఘాల సమావేశాలు, కార్యక్రమాలకు ఈ భవనం వేదికగా నిలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సి చందా, మాజీ సర్పంచ్ నారాయణ, మాజీ ఉప సర్పంచ్ జంతి భాయ్, జవర్ సింగ్, పంచాయతీ కార్యదర్శి కవిత పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు అఫ్రీన్ అక్బర్, భరత్, పర్వీన్ కలీం, జగదేవి శివరాజుతో పాటు మహిళా సంఘ అధ్యక్షురాలు లింగవ్వ, సీఏ పుష్పలత, అంగన్‌వాడీ టీచర్ విజయ, గ్రామ పెద్దలు రాంరెడ్డి, సాయగౌడ్, తిరుపతి, ఆటో బాబు, పోతన్న, మోహన్ సింగ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఐకెపి వివోఏల నిరవధిక సమ్మె



**రుద్రూర్, మే 25 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో ఐకెపి వివోఏలు సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు జరీనా బేగం మాట్లాడుతూ వీవోఏలకు కనీస వేతనం 26,000 వేల రూపాయలు ఇవ్వాలని,పని భారం తగ్గించాలని,అర్హులైన వివోఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలని, 58 జీవో ను సవరించాలని, వివోఏలకు సాధారణఆరోగ్య బీమా సౌకర్యం 20లక్షల రూపాయల వరకు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు.ఈ సమ్మెలో ఉపాధ్యక్షురాలు జిజియా భాయ్ , కార్యదర్శి జి.స్వరూప,సహాయ కార్యదర్శి నాగరాణి,కోశాధికారి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 138 దరఖాస్తులు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి మే 25. (ప్రజాజ్యోతి)** ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 138 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రాలు సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అందిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఇస్తూ, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజావాణికి వచ్చిన అర్జీలలో భూ సమస్యలు, పింఛన్లు, ఉపాధి, ధాన్యం కొనుగోళ్లు, కుటుంబ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన వినతులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు విక్టర్ , ఎస్పీ గిరి, బాన్సువాడ, ఎల్లారెడ్డి ఆర్డీవోలు, జెడ్పి సీఈవో చందర్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# అకుల యేసయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 25:** మెదక్ మండలం పాతూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు అకుల. యేసయ్య ఆదివారం అనారోగ్యంతో మృతిచెందారు. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి సోమవారం పాతూరు గ్రామానికి చేరుకుని ఆకుల యేసయ్య పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం యేసయ్య భార్యను, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పిస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్య రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్,మాజీ ఎంపీపీ కొత్తపల్లి. కిష్టయ్య, నాయకులు సుదర్శన్, మల్లేష్, ఏసుదాస్, శ్రీశైలం, నరేష్, సిద్ధిరాములు, తిరుపతి, సుధాకర్ తదితరులు ఉన్నారు.

### జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ

# దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 25 :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా లో ఘనంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ నగేష్ అధికారులకు తెలిపారు.సోమవారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించా రు . ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మెదక్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జూన్ 2 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలన్నారు. పతాకావిష్కరణ, తెలంగాణ తల్లి చిత్రపటా నికి పూలమాలలు సమర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రజాప్రతిని ధుల సందేశాలు, తెలంగా ణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించేల కార్యక్రమాలను రూపొందిం చాలన్నారు. స్టేజీ,మైక్, సౌండ్,త్రాగునీరు,విద్యుత్,పార్కింగ్ లను ఏర్పాటు చేయాలన్నారు. ,రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా ఎదుగుతోందని పేర్కొన్నా రు.ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులను కోరారు. అన్ని శాఖల అధికారుల సమన్వ యంతో ఘనంగా ఏర్పాట్లు చేయాలన్నారు.అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ. ట్రాఫిక్, రవాణా ,పార్కింగ్ బందోబస్తు కు పకడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ సిఈవో ఎల్లయ్య,డిఆర్ ఓ అంబాదాస్ రాజేశ్వర్ డిఆర్డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి





**నర్సాపూర్ మే 25 (ప్రజాజ్యోతి)** గర్భిణులు, కిశోర బాలికలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడానికి, సంపూర్ణ ఆరోగ్యంగా ఉ ండటానికి నిత్యం పోషకాహారం తీసుకోవడం ఎంతో అవసరమని నర్సాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పేర్కొన్నారు. '99 రోజుల కార్యాచరణ' ప్రణాళికలో భాగంగా సోమవారం పట్టణంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మహిళా సంక్షేమ వారోత్సవాల కార్యక్రమాన్ని ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పౌష్టికాహార ప్రదర్శనను ఆమె నిశితంగా పరిశీలించి, అక్కడికి వచ్చిన మహిళలతో 'పోషణ్' ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. నిత్యం తీసుకునే ఆహారపు అలవాట్లపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలన్నారు. సరైన పోషక విలువలు ఉన్న ఆహారాన్ని భాగం చేసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అనంతరం ఈ శిబిరంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయికుమార్, కౌన్సిలర్లు సుధీర్, అఫ్రిన్, మెడికల్ ఆఫీసర్ సాయి దీప్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివకుమారి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

### మత్స్య సహకార సంఘం

# అధ్యక్షుడిగా గూళ్ల బాగులు ఏకగ్రీవ ఎన్నిక

**మిరుదొడ్డి, మే 25,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ధర్మారం ప్రాథమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడిగా గూళ్ల బాగులును సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కే. ఎల్లం, కార్యదర్శిగా కె. కిషోర్‌తో పాటు ఆరుగురు డైరెక్టర్లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి వెల్లడించారు. ఎలక్షన్ ఆఫీసర్ యాదగిరి సమక్షంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గూళ్ల బాగులు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని, మత్స్యకారుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. తనపై నమ్మకం వుంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### స్వదేశీ జాగరణ మంచ్ కార్యకర్తల

# ప్రశిక్షణ వర్గాన్ని విజయవంతం చేయాలి

**మిరుదొడ్డి, మే 25,(ప్రజాజ్యోతి):** ఈనెల 27వ తేదీ బుధవారం నిర్వహించనున్న స్వదేశీ జాగరణ మంచ్ కార్యకర్తల ప్రశిక్షణ వర్గాన్ని విజయవంతం చేయాలని స్వదేశీ జాగరణ మంచ్ నాయకులు ఐలయ్య పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వదేశీ స్వాభిమానానికి ప్రతీకగా, స్వావలంబనకు పునాదిగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా స్వదేశీ జాగరణ మంచ్ దీర్ఘకాలంగా స్వావలంబన భారత్ లక్ష్యంగా కృషి చేస్తోందన్నారు. మారుమూల గ్రామాల నుంచి పట్టణాల వరకు స్వదేశీ యాత్రలు, స్వదేశీ మేళాలు, అవగాహన శిబిరాల ద్వారా ప్రజల్లో స్వదేశీ భావనను విస్తృతంగా వ్యాప్తి చేస్తున్నట్లు తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి స్వదేశీ మార్గమే మూలాధారమని, ప్రతి పౌరుడు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈనెల 27న శ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమంలో నిర్వహించే కార్యకర్తల ప్రశిక్షణ వర్గంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# వరి కొయ్యలు తగలబెడితే రైతుకు భారీ నష్టం

- వ్యవసాయ అధికారి సత్యాన్వేష్

**మిరుదొడ్డి, మే 25, (ప్రజాజ్యోతి):** పంటలు కోసిన వెంటనే వరి కొయ్యలను తగలబెట్టడం వల్ల పర్యావరణానికి నష్టం కలగడంతో పాటు భూసారం దెబ్బతింటుందని వ్యవసాయ అధికారి సత్యాన్వేష్ హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో పంట కొయ్యలు తగలబెట్టిన పొలాలను ఎస్ఐ సతీష్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశమై అవగాహన కల్పించారు. వరి పంట కోసిన తర్వాత గడ్డిని తగలబెట్టడం సరైన విధానం కాదని ఆయన తెలిపారు. గతంలో రైతులు పంట కోసిన అనంతరం కొంతకాలం నీటిని పొలంలో నిల్వ ఉంచి, చెట్ల కొమ్మలు, ఆకులు వేసి వాటిని సహజంగా కుళ్లిపోయేలా చేసేవారని గుర్తు చేశారు. గడ్డిని తగలబెట్టడం వల్ల భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు, క్రిమికీటకాలు నశించడంతో పాటు దట్టమైన పొగతో పర్యావరణం దెబ్బతింటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మంటలు అదుపుతప్పి ఆస్తినష్టం సంభవించే ప్రమాదం కూడా ఉందన్నారు. పంట కోసిన వెంటనే గడ్డి త్వరగా కుళ్లిపోవడానికి ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా భూసారం పెరగడంతో పాటు రైతులకు మేలు చేసే క్రిమికీటకాలు వృద్ధి చెందుతాయని, తద్వారా పంట దిగుబడులు కూడా మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, ఏఈవోలు రేఖ, అఖిల్‌తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు

- పది రోజుల్లో కొనుగోలు
- ప్రక్రియను పూర్తి చేస్తాం
- ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- 10 కేంద్రాల్లో కొనుగోలు పూర్తి
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్







**మెదక్ (ప్రజాజ్యోతి ) మే 25** రైతులు అధైర్య పడద్దని , ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. సోమవారం నర్సాపూర్ మున్సిపాలిటీలోని సాయి కృష్ణ రైస్ మిల్ ను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. నర్సాపూర్ లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డి ఎం సి ఎస్ జగదీష్ ,డి ఎస్ ఓ నిత్యానంద్ తహాసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడు తూ.. ధాన్యం కొనుగోళ్లను వచ్చే 10 రోజుల్లో పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందిం చామని జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్ తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన అధికారులు పనిచేస్తున్నారని తెలి పారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం, కొనుగోలు సంస్థలు, రైస్ మిల్లర్లు, రవాణా విభాగా లు సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నా యని పేర్కొన్నారు. రైతులకు వెంట వెంటనే చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు పేరుకుపో కుండా వెంటనే రైస్ మిల్లులకు తరలిస్తూ, లోడింగ్--అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు సూచించారు. వర్షాల పరిస్థితులను దృష్టిలో ఉ ంచుకొని ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. అవసరమైన టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచ డంతో పాటు అవసరమైతే అదనపు కేటాయింపులు కూడా చేపడుతున్నామని తెలిపారు.ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించడం, లారీలు.. ఇతర రవాణా వాహనాల ను సమృద్ధిగా అందుబా టులో ఉంచడం, రైతులకు తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ వివరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల ప్రతిభను వికసింపజేసిన పీఎం శ్రీ సమ్మర్ క్యాంప్

- పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిన ప్రత్యేక సమ్మర్ శిబిరం





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మే 25:** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి సృజనాత్మకతకు కొత్త దారులు చూపించిన వెల్దుర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమ్మర్ క్యాంప్ విజయవంతంగా ముగిసింది. మే 11న ప్రారంభమైన ఈ ప్రత్యేక శిబిరం మే 25న ఆనందోత్సాహాల మధ్య ముగియగా, విద్యార్థులు నేర్చుకున్న అనుభవాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, విద్యార్థుల మానసిక, శారీరక మరియు సాంస్కృతిక అభివృద్ధి కోసం నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంప్ వారికి జీవితాంతం ఉపయోగపడే అనేక విలువలను అందించిందన్నారు. ఆటలు, యోగా, కరాటే, సంగీతం, నృత్యం వంటి కార్యక్రమాల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారని తెలిపారు. డాన్స్ మాస్టర్ చింటూ విద్యార్థులకు నృత్యంలో లయ, భావ వ్యక్తీకరణ, క్రమశిక్షణను నేర్పగా, కరాటే మాస్టర్ నైనిషా ఆత్మరక్షణతో పాటు ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. యోగ టీచర్ అనంత రెడ్డి యోగా ద్వారా ఆరోగ్య పరిరక్షణ, మానసిక ప్రశాంతత యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మ్యూజిక్ టీచర్ చంద్ర గౌడ్ సంగీత స్వరాలతో విద్యార్థుల్లో కళాప్రేమను పెంపొందించారు. ఈ శిబిరం ద్వారా విద్యార్థులు కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడమే కాకుండా, సమయపాలన, జట్టు భావన, పరస్పర గౌరవం, క్రమశిక్షణ వంటి మంచి విలువలను అలవరుచుకున్నారు. గ్రామీణ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందం, శిక్షకులు మరియు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థుల ప్రతిభను వికసింపజేసిన ఈ సమ్మర్ క్యాంప్ అందరికీ చిరస్మరణీయంగా నిలిచిపోతుందని అయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తో పాటు ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, విజయ్ మోహన్ రాజ్, ఖదీర్ పాషా పాల్గొన్నారు.

# పోషకాహారమే ఆరోగ్యానికి బలం

- జిల్లా కలెక్టర్ హైమావతి





**సిద్ధిపేట, మే 18 ,(ప్రజాజ్యోతి):** ప్రభుత్వం గర్భిణీ స్త్రీలు ,చిన్నారుల ఆరోగ్య రక్షణ కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పలు రకాల పోషకాహార పదార్థాలు అందిస్తున్నదని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మహిళా అభివృద్ధి , శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషకాహార మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మేళాలో ఏర్పాటు చేసిన వివిధ పోషకాహార స్టాల్లను పరిశీలించిన కలెక్టర్, అక్కడ ప్రదర్శించిన పలు ఆహార పదార్థాలను రుచి చూశారు. ఆహార పదార్థాలు ఎంతో పోషకవంతంగా ఉ న్నాయని అభినందిస్తూ, గర్భిణీ మహిళలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇలాంటి ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని సూచించారు. అనంతరం మహిళా, శిశు సంక్షేమానికి సంబంధించిన పలు అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో ప్రతి వారం ఒక ప్రత్యేక థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ వారం మహిళా, శిశు సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి పోషకాహార మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆకుకూరలు, పండ్లు, ధాన్యాలు వంటి ప్రకృతి సిద్ధమైన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా గర్భిణీలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు ఆరోగ్యవంతమైన శిశువుకు జన్మనిస్తారని తెలిపారు. శిశువు జననం అనంతరం కూడా కొంతకాలం పాటు తల్లులకు, శిశువులకు ఉచిత పోషకాహారం అందించడం జరుగుతుందని వివరించారు. పోషకాహారంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఈ మేళా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో శారద, డీఆర్‌డీఓ జయదేవ్ ఆర్య, సీపీఓ దశరథం, డిహెచ్ఓ సువర్ణ, డిటిసిపిఓ రాము తదితర అధికారులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అంతం.. మనందరి బాధ్యత

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్ధిపేట, మే 25 ,(ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లాను క్షయ వ్యాధి రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి పిలుపునిచ్చారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సౌజన్యంతో నాసర్‌పురా అర్బన్ హెల్త్ సెంటర్‌లో టీబీ బాధితులకు పోషకాహార ఆహార బాస్కెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ కె. హైమావతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ధనరాజ్‌తో కలిసి టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్లు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, క్షయ వ్యాధితో బాధపడుతున్న వారు వైద్యుల సూచనలు పాటిస్తూ క్రమం తప్పకుండా మందులు వాడాలని సూచించారు. పోషక విలువలు అధికంగా ఉన్న ఆహారం తీసుకోవడం ద్వారా శరీరంలో రోగనిరోధక శక్తి పెరిగి వ్యాధిని పూర్తిగా జయించవచ్చని తెలిపారు. టీబీ రోగులను ఆరోగ్యవంతులుగా మార్చేందుకు జిల్లా ఇండస్ట్రియల్ సెంటర్ జనరల్ మేనేజర్ గణేష్ రామ్, వైట్ ఫీల్డ్ బయో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శివాజీ నాల్కర్ సహకారంతో ఏడు రకాల పోషకాహార పదార్థాలతో కూడిన ఫుడ్ బాస్కెట్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ స్థాయిలో ఆరోగ్య సిబ్బంది ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో టీబీ లక్షణాలను ముందుగానే గుర్తించి బాధితులకు తగిన చికిత్స అందించాలని ఆదేశించారు. టీబీ రోగులు మందులతో పాటు కనీసం ఆరు నెలల పాటు పోషకాహారం తీసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ నిర్మల రెడ్డి, డాక్టర్ వినోద్ బాబ్జి, డాక్టర్ శ్రీకాంత్, డెమో నవీన్ రాజ్, హెచ్ఈ సత్యనారాయణ, సూపర్వైజర్లు రాజేందర్, రమణ, రాజు, మల్లయ్య, తిరుపతి రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.







### కొన్ని రోజులుగా

# ఒరిగి ఉన్న 33 కేవీ విద్యుత్ స్థంభాలు

- ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని పొలాలకు వెళ్తున్న రైతులు
- పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులపై ఆగ్రహం

**మిరుదొడ్డి, మే 25, (ప్రజాజ్యోతి):** సిద్దిపేట జిల్లా తొగుట మండల పరిధిలోని తుక్కాపూర్ నుంచి అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని ఖాజీపూర్, జంగపల్లి సబ్‌స్టేషన్లకు సరఫరా అయ్యే 33 కేవీ విద్యుత్ లైన్‌కు చెందిన భారీ విద్యుత్ స్థంభాలు గత 20 రోజుల క్రితం ఒరిగి రైతు పొలంలోనే పడివున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామ శివారులో బద్దిపోచమ్మ ఆలయం సమీపంలో రైతు ఆరుగొండ జయరాములు వ్యవసాయ పొలంలో ఈ విద్యుత్ స్థంభాలు ప్రమాదకరంగా వాలిపోయి ఉన్నాయి. భారీ విద్యుత్ తీగలు నేలకు దగ్గరగా వేలాడుతూ ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో రైతులు పొలాలకు వెళ్లేందుకు జంకుతున్నారు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో పశువులను మేపడానికి వెళ్లే రైతులు, గ్రామస్థులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక రైతుల కథనం ప్రకారం, ఇటీవల కురిసిన గాలివానల కారణంగా ఈ విద్యుత్ స్థంభాలు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. సంఘటన జరిగిన వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించినప్పటికీ, కేవలం పరిశీలనకే పరిమితమై సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ స్థంభాలు పొలంలో పడిపోవడంతో వ్యవసాయ పనులు కూడా ప్రభావితమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొలంలో ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్రాలు తీసుకెళ్లడం కష్టంగా మారిందని, ఎప్పుడైనా విద్యుత్ సరఫరా జరిగితే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ ఉ న్నతాధికారులు స్పందించి విరిగిపోయిన స్థంభాలను తొలగించి కొత్త విద్యుత్ స్థంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు, రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదం జరగక ముందే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అధికారుల హాజరు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ దీపక్ తివారి






**వికారాబాద్ ప్రతినిధి, మే 25(ప్రజాజ్యోతి):** జిల్లాలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి సంబంధిత జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ఉద్దేశించి ఆయన ఈ సూచనలు చేశారు. ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆలస్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వివరించి దరఖాస్తులు సమర్పించినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఆర్‌డీఓలు, తహసీల్దార్ల పరిధిలో స్వీకరించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందిస్తూ, సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రత్యేకంగా భూసంబంధిత సమస్యలు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, గృహ నిర్మాణం, వ్యవసాయం, ఉపాధి, జిల్లా పంచాయతీ, భూ సర్వే తదితర అంశాలపై వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యంతో పరిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 189 దరఖాస్తులు స్వీకరించబడినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పి సీఈఓ సుధీర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట'లో వార్డు 3 కార్ఖానా పర్యటన

### – బస్తీల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీగణేష్ క్షేత్రస్థాయి పరిశీలన





**బోయిన్ పల్లి,మే 25.(ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ అభివృద్ధికి చేపట్టిన "నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట" కార్యక్రమంలో భాగంగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం వార్డు--3 కార్ఖానాలో విస్తృతంగా పర్యటించారు. మహంకాళీ దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయం, చర్చ్ గల్లీ ప్రాంతాల్లో అధికారులు, స్థానిక నాయకులతో కలిసి బస్తీల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. బస్తీల్లో కాలినడకన తిరుగుతూ ప్రజలతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే డ్రైనేజీ, మంచినీటి సరఫరా, అంతర్గత రహదారులు, వీధి దీపాలు, పారిశుధ్య సమస్యలను స్వయంగా పరిశీలించారు. స్థానికుల నుండి వచ్చిన వినతులను అక్కడికక్కడే స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంజనీరింగ్, వాటర్ వర్క్స్, శానిటేషన్, విద్యుత్ శాఖ అధికారులకు పనులను వేగంగా పూర్తి చేయాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, ప్రతి వారం పనుల పురోగతిపై నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, "కంటోన్మెంట్‌లోని ప్రతి బస్తీ, ప్రతి కాలనీ సమగ్ర అభివృద్ధే నవ కంటోన్మెంట్ నిర్మాణ బాట లక్ష్యం. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు జమీల్, విశాల్, ఉడుత మహేష్, షణ్ముఖం, లెస్లీ, పవన్, ప్రదీప్, రాజ్‌కర్, మురళీ, శ్రవణ్, బస్తీ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

### రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన సర్పంచులు నరసింహారెడ్డి,మీనాక్షి దశరథ్ నాయక్




**కొత్తూర్ మే 25 (ప్రజా జ్యోతి) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో, కొత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,బ్రెడ్లు సర్పంచుల చేతుల మీదగా సర్పంచులు నరసింహారెడ్డి,మీనాక్షి దశరథ్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి సుఖ సంతోషాలతో కలకాలం ఆనందంగా ఉండాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు గౌడ్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,వార్డు సభ్యులు జయేందర్ రెడ్డి,బోకుల రాజు,రాజేష్,తీగాపూర్ శ్రీను, సతీష్ గౌడ్,శ్రీశైలం, పాపిరెడ్డి, దామోదర్ రెడ్డి,అరుణ్ కుమార్ రెడ్డి,నరేష్,భరత్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.





## ఐకేపి విఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి







### బీఆర్ఎస్, బీయంపి పార్టీతో సహా ఎల్.హెచ్.పి.ఎస్‌ల ఐకేపి విఓఏలకు సంఘీభావం

**పరిగి, మే 25 (ప్రజాజ్యోతి) :** తమ హక్కుల సాధన కోసం పోరాడుతున్న ఐకేపి విఓఏ లు రాష్ట్ర జేఏసి పిలుపు మేరకు సోమవారం పరిగి పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ పరిగి మండల అధ్యక్షుడు ఆర్. ఆంజనేయులు, సీనియర్ నాయకుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు వార్ల రవి, తాహేర్ అలీ, నరేష్ యాదవ్, ఆనెం ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ కృష్ణ, మునీర్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు. అలాగే బీయంపి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్ట్యా నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద్ నాయక్ కూడా మద్దతు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న ఐకేపి విఓఏలు మాట్లాడుతూ తమ ప్రధాన డిమాండ్లైన గౌరవ వేతనం పెంపు, ఉద్యోగ భద్రత కల్పించడం, పని భారం తగ్గించడం వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం, రెండున్నర సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు.

## రైతాంగానికి వరం కానున్న కొందుర్గు-పరిగి ప్రాజెక్టు-ఎమ్మెల్యే టిఆర్ఆర్





### రూ.587 కోట్ల నిధుల మంజూరుపై పరిగిలో కాంగ్రెస్ నేతల సంబరాలు

**పరిగి, మే 25 (ప్రజాజ్యోతి) :** పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.587 కోట్ల నిధులు మంజూరు చేయడంతో పరిగి పట్టణంలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి (టిఆర్ఆర్) ఆధ్వర్యంలో కొడంగల్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ, కొందుర్గు--పరిగి--లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు కోసం గతంలో అనేక పోరాటాలు చేశామని తెలిపారు. ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించేందుకు పార్టీ నాయకులను కూడా ప్రాజెక్టు ప్రాంతానికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే నియోజకవర్గంలోని దాదాపు 600 చెరువులు నిండే అవకాశం ఉండడంతో పాటు రైతులకు సాగునీటి సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు. భూగర్భ జలాల మట్టం పెరిగి బోర్లలో నీరు సమృద్ధిగా లభిస్తుందని చెప్పారు. రైతులు అధిక పంటలు పండించుకునే అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రూ.587 కోట్ల నిధుల మంజూరు ప్రాంతీయ సాగునీటి అభివృద్ధికి కొత్త ఊపు తీసుకువస్తుందని, ఇది రైతాంగానికి ఎంతో మేలు చేసే నిర్ణయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు, కౌన్సిలర్లు, మహిళా నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా యాత్ర కాదు.. బీజేపీ ఉనికి గోస యాత్ర : ఎమ్మెల్యే టీఆర్ఆర్







**పరిగి, మే 25 (ప్రజా జ్యోతి) :** బీజేపీ నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకునేందుకే బస్సు యాత్రలు నిర్వహిస్తూ రైతులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి విమర్శించారు. కుల్కచర్ల మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్ల పరిశీలనకు వచ్చిన బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై చేసిన విమర్శలకు స్పందిస్తూ మార్కెట్ కమిటీ ఆవరణలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డుకు వచ్చిన వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా మాట్లాడారు. రైతుల సమస్యలపై బీజేపీకి నిజమైన చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వం విధించిన 52 లక్షల మెట్రిక్ టన్నుల పరిమితిని తొలగించి, చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీతో హామీ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులు ఎంత వరి పండించినా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేసి రూ.847 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు.

రైతులకు వరిపై రూ.500 బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో లేనివిధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే వివరించారు. పరిగి ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు భూసేకరణకు రూ.587 కోట్ల నిధులను మంత్రివర్గం మంజూరు చేసిందని గుర్తు చేశారు. దాదాపు 3 వేల ఎకరాల భూసేకరణ చేపట్టి కృష్ణా నది, ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టుల ద్వారా ఈ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

స్థానిక చెరువులను నింపి రైతులకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. గతంలో కేసీఆర్ ఎన్నికల సమయంలో ప్రాజెక్టుల పేరుతో హామీలు ఇచ్చి అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పటి నుంచే సాగునీటి కోసం పోరాడిందని, ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.

ఏకకాలంలో రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇలాంటి రైతు అనుకూల నిర్ణయాలు తీసుకున్నారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని అన్నారు. ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రవీంద్రభారతిలో ఘనంగా అవార్డుల ప్రదానోత్సవం

### సమాచార హక్కు చట్టం సాధన కమిటీకి బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2026 పురస్కారం అందజేత

**హైదరాబాద్ మే 25 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ సమాజంలో సమాచార హక్కు చట్టం – 2005 మరియు పౌర హక్కుల రక్షణకై, పారదర్శకతకై నిరంతరం శ్రమిస్తున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ కి దక్కిన అరుదైన గౌరవం నిన్న రవీంద్రభారతి వేదికగా సాకారమైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ నుండి ఈ ఏడాదికి గానూ ఎంపికైన ప్రతిష్టాత్మక బెస్ట్ ఎన్జీవో ఆఫ్ ది ఇయర్ – 2026 అవార్డును కమిటీ ప్రతినిధులు అత్యంత వైభవంగా అందుకున్నారు.



హైదరాబాద్‌లోని ప్రముఖ సాంస్కృతిక వేదిక రవీంద్రభారతిలో జరిగిన ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా ముగిసింది. సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి లతో పాటు కమిటీ ముఖ్య నాయకులు, ప్రతినిధులు ఈ పురస్కారాన్ని స్వీకరించారు. ఈ చారిత్రాత్మక క్షణంలో భాగస్వాములు అయ్యేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జాతీయ, రాష్ట్ర, జిల్లా, మరియు గ్రామ స్థాయి కమిటీ సభ్యులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అవార్డును అందుకున్న అనంతరం రవీంద్రభారతి ప్రాంగణం కమిటీ సభ్యుల హర్షధ్వానాలు, అభినందనలతో మిన్నంటింది.

**ఇది ప్రతి సభ్యుని నిరంతర కృషికి దక్కిన గౌరవం :** ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ మాట్లాడుతూ ఈ అవార్డు సమాజంలో మనం తెస్తున్న మార్పుకు, మన నిబద్ధతకు దక్కిన సగర్వ నిదర్శనం. నిరంతరం ప్రజాసేవలో భాగస్వాముల వుతున్న మన కమిటీ సభ్యులందరి అలుపెరగని కృషి వల్లే ఈ రోజు ఈ ప్రతిష్టాత్మక వేదికపై ఈ గౌరవాన్ని అందుకోగలిగాం. ఈ పురస్కారం భవిష్యత్తులో మన బాధ్యతను మరింత పెంచింది. ఇదే స్ఫూర్తితో ప్రజాసేవలో మన సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తుంది అని సగర్వంగా ప్రకటించారు. తెలంగాణ ప్రభుత్వ అధికారిక పురస్కారాన్ని అందుకుని, సరికొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెడుతున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ సభ్యులందరికీ పలువురు ప్రముఖులు, సామాజిక విశ్లేషకులు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నారు.

– ప్రజాసేవలో సగర్వంగా సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కడమంచి అజయ్ కుమార్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు అరవింద స్వామి, బాపయ్య,బోగం విష్ణు,ముచ్చర్ల మల్లేష్,మూల జితేందర్ రెడ్డి,గుడ్డేటి ప్రవీణ్,దీపక్ కులకర్ణి,శ్రవణ్,రేపాక కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న డా. మెతుకు ఆనంద్

### – కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు



**వికారాబాద్ ప్రతినిధి, మే 25(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కుటుంబ సమేతంగా శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలను అందజేశారు. డాక్టర్ ఆనంద్ ఆలయంలో అభిషేకం, అర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజల సుఖసంతోషాలు, శాంతి, అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులతో మమేకమై మాట్లాడారు. స్వామివారి దర్శనం పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు భక్తులు పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులు మాజీ ఎమ్మెల్యే ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రైట్స్ ఇష్యూను జారీ చేసిన శక్తి ప్రెస్ లిమిటెడ్

**హైదరాబాద్, మే 25 (ప్రజా జ్యోతి) :** మధ్య భారత్ లోని ప్రింటింగ్, ప్యాకేజింగ్ పరిశ్రమలో అభివృద్ధి చెందుతున్న సంస్థ అయిన శక్తి ప్రెస్ లిమిటెడ్, తన విస్తరణ ప్రణాళికలకు నిధులు సమకూర్చుకోవడానికి రైట్స్ ఇష్యూ ద్వారా రూ.49.28 కోట్ల వరకు సమీకరించాలని యోచిస్తోందని రైట్స్ ఇష్యూపై శక్తి ప్రెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాఘవ్ కైలాష్నాథ్ శర్మ సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ మే 07న సబ్స్ క్రిప్షన్ కోసం ప్రారంభమైన ఈ రైట్స్ ఇష్యూ మే 29న ముగుస్తుందని తెలిపారు. ఆర్థిక స్థితిని బలోపేతం చేయడానికి, వృద్ధి కార్యక్రమాలకు నిధులు సమకూర్చేందుకు ఒక్కో షేరుకు రూ.20 ధరతో రైట్స్ ఇష్యూను ప్రారంభించినట్లు తెలిపారు. ఇది ప్రస్తుత వాటాదారులకు కంపెనీలో తమ ఈక్విటీని పెంచుకునే అవకాశాన్ని అందిస్తుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్




**కూకట్ పల్లి, మే 25 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ టిపిసిసి ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బండి రమేష్ ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రిని కలిసిన రమేష్ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ముందుగా రమేష్ సీఎం రేవంత్ కి పూల బొకే ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు. తనపై విశ్వాసముంచి కార్పొరేషన్ చైర్మన్‌గా తనను నియమించినందుకు సీఎంకి రమేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం రేవంత్ రమేష్ ను అభినందించారు. రాష్ట్రంలోని కమ్మసంఘాలన్నింటిని ఏక తాటిపైకి తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. ఇచ్చిన పదవికి గౌరవం పెరిగేలా వన్నె తెచ్చేలా వ్యవహరించాలని కార్పొరేషన్ ద్వారా సంఘంలోని పేదల అభివృద్ధికి వారిలో రాజకీయ చైతన్యం తెచ్చేందుకు కృషి చేయాలన్నారు. పేద ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు అటు కార్యకర్తలను ఇటు కార్పొరేషన్‌కు చెందిన ఆయాసంఘాలను, సభ్యులను సమన్వయం చేస్తూ ముందుకెళ్లాలని సీఎం సూచించినట్లు రమేష్‌కి ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డిప్యూటీ చైర్మన్ పరుచూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



### సేవా కార్యక్రమాలు యువతకు ఆదర్శం – ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, మే 25.(ప్రజా జ్యోతి) :** జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ గోన శాంసన్ రాజు జన్మదినాన్ని పురస్కరించుకుని అన్న నగర్‌లో సోమవారం నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, పుట్టినరోజు అంటే కేవలం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం కాదని, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. పేదలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో తన జన్మదినాన్ని సేవా కార్యక్రమానికి అంకితం చేసిన శాంసన్ రాజు గారి ఆలోచన యువతకు ఆదర్శమని కొనియాడారు. శ్రీగణేష్ ఫౌండేషన్ స్థాపించిన నాటి నుండి "సేవే మా ధ్యేయం" అనే నినాదంతో ఉచిత వైద్య శిబిరాలు, కంటి పరీక్షలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదవాడి ఆరోగ్యమే ప్రభుత్వానికి, ఫౌండేషన్‌కు ప్రథమ ప్రాధాన్యత అని, ఆర్థిక ఇబ్బందుల వల్ల వైద్యం అందక ఇబ్బంది పడుతున్న వారికి ఇలాంటి వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రజలను ఉద్దేశించి ఆరోగ్యమే మహాభాగ్యమని, చిన్న అనారోగ్యాన్ని కూడా నిర్లక్ష్యం చేయ వద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ మెగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో జనరల్ మెడిసిన్, గుండె, షుగర్, బీపీ, కంటి, దంత, ఆర్థో విభాగాలకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. అన్న నగర్‌తో పాటు పరిసర బస్తీల నుండి వందలాది మంది ప్రజలు శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, వైద్య సిబ్బంది, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజావాణి' దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో,మే 25( ప్రజాజ్యోతి ):
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ క్షేత్రస్థాయిలో



పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి కలెక్టర్ దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 353 మంది అర్జీదారులు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించగా మరికొన్నింటిని అధికారులకు బదిలీ చేశారు. త్వరితగతిన దరఖాస్తులు పరిష్కరించాలని, పెండింగ్ దరఖాస్తులు క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండల రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు సిద్ధం

బీర్‌పూర్, మే 25 (ప్రజా జ్యోతి):
బీర్ పూర్ మండల పరిధిలోని రైతులకు ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలను అందుబాటులోకి తెచ్చిందని మండల వ్యవసాయ అధికారి నీల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. బస్తా అసలు ధర రూ. 4,905/– ఉండగా,



సబ్సిడీ పోను రైతులు రూ. 2,452.50/– మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 30 కిలోల బరువుండే ఒక బస్తా విత్తనాలు రెండున్నర ఎకరాల పొలానికి సరిపోతాయి. మండలవ్యాప్తంగా మొత్తం 1,666 బస్తాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో బీర్ పూర్ పిఎసిఎస్ పరిధిలో 366, కొల్వాయి పిఎసిఎస్ లో 467, తుంగూరు ఆగ్రోస్ కేంద్రంలో 416, బీర్ పూర్ ఆగ్రోస్ కేంద్రంలో 417 బస్తాలు సిద్ధంగా ఉంచారు. విత్తనాలు కావలసిన రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను సమర్పించి వీటిని పొందవచ్చు. వరి పొలాల్లో జీలుగ చల్లి, 45 రోజులకు పూత దశలో దున్ని నాటు వేస్తే భూమికి పచ్చిరొట్ట ఎరువు అంది అధిక దిగుబడి వస్తుందని ఏఓ తెలిపారు. దీనివల్ల ఒక బస్తా యూరియా వాడకాన్ని తగ్గించుకోవచ్చని, రైతులు ఎలాంటి సందేహాలున్నా సంబంధిత ఏఓ లేదా ఏఈఓలను సంప్రదించాలని ఆయన కోరారు.

## గుడిసెలు లేని గ్రామాల నిర్మాణమే కాంగ్రెస్ లక్ష్యం

### పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న ప్రభుత్వం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కొడిమ్యాల, మే 25,(ప్రజాజ్యోతి):
గుడిసెలు లేని గ్రామాల నిర్మాణమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ఏడెల్లి రాజయ్య–కాంతవ్వ దంపతులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకుని గృహప్రవేశం నిర్వహించారు. ఈ





కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరై ఇంటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రతి నిరుపేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం జీవన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుర్రం నర్సయ్య, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండూరి రాజేష్, ప్యాక్స్ ఛైర్మెన్ మెన్నేని రాజనర్సింగ రావు,గోగూరి మహిపాల్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, సర్పంచులు కడారి మల్లేశం, నేరెళ్ల మహేష్, గంగవ్వ, నాయకులు పర్లపల్లి ప్రసాద్, మ్యాకల మల్లేశం, వినోద్‌రెడ్డి, లింగాల అజయ్, కొత్తూరి సతీష్, రంజిత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా మానసిక శారీరక దృఢత్వం ,అలవడుతుంది

### క్రికెట్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్ ను ప్రారంభించిన సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి,

ఎండపల్లి, మే 25, ప్రజా జ్యోతి:
క్రీడల ద్వారా, మానసిక శారీరక దృఢత్వంతో పాటు స్నేహభావం పెరుగుతుందని, సర్పంచ్ జీరెడ్డి



మహేందర్ రెడ్డి తెలిపారు, మండలంలోని కొత్తపేట గ్రామంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్, మహేందర్ రెడ్డి క్రీడాకారులు గ్రామస్తులతో కలిసి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు, గ్రామంలో యువతకు క్రికెట్ మ్యాచ్ లకు ఆర్థిక సాయం అందజేస్తూ వారితో పాటు సామాజిక సేవా కార్యక్రమంలో ఆదర్శంగా నిలుస్తున్నారు, క్రికెట్ పోటీలను ప్రారంభించి వారితో కాసేపు క్రికెట్ ఆడి ఉల్లాసంగా గడిపారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని గెలుపు కోసం నిరంతరం శ్రమించాలని, క్రీడల వల్ల మానసిక శారీరక దృఢత్వం స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని ఆరోగ్యంగా ఉంటారని ఈ పోటీలు నేటి నుండి మూడు రోజులపాటు అట్టహాసంగా కొనసాగుతాయని ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి 5000 రూపాయలు రెండవ బహుమతి 3000 రూపాయలు అందజేస్తామని పేర్కొన్నారు, అనంతరం క్రీడాకారులు,యువత గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి నీ శాలువాతో ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గోపాల్ రావు, వార్డు సభ్యులు, శ్యామల స్వప్న రమేష్ రవి రాయమల్లు బక్కయ్య యాదగిరి మాజీ సర్పంచ్ రాజేశం మాజీ ఉపసర్పంచ్ భూమయ్య గ్రామ క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు ,

## గర్భిణీలకు ఎనీమియా స్క్రీనింగ్ డ్రైవ్

చొప్పదండి, మే 25 (ప్రజాజ్యోతి):
చొప్పదండి ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీ స్త్రీలకు ఎనీమియా స్క్రీనింగ్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, డీఎంహెచ్ఓ వెంకటరమణ



ఆదేశాల మేరకు పిపిపిపి రాష్ట్ర కార్యక్రమంలో భాగంగా స్క్రీనింగ్ డ్రైవ్ చేపట్టినట్లు వైద్యాధికారి శ్రీ కీర్తన తెలిపారు. ఈనెల 25 నుండి 30 వరకు 100 శాతం గర్భిణీ స్త్రీలకు స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైద్యాధికారి సురేందర్, సిహెచ్ఓ వెంకటస్వామి, అంగన్వాడి సూపర్వైజర్ సుధారాణి, నస్రత్, పర్యవేక్షకులు శ్రీదేవి, జకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముస్తాబాద్, మే 25( ప్రజా జ్యోతి):
పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిమరియు సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ళ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పక్క ప్రణాళికతో సీఎంఆర్ఎఫ్ నిధులను పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు అందిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు.ఈరోజు మండలానికి సుమారు 22 సీఎంఆర్ఎఫ్ చెక్కులు రావడంతో దాదాపు రూ.9 లక్షల 50 వేల వరకు పేద, మధ్యతరగతి ప్రజలు లబ్ధి పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, ఉచ్చిడి బాల్‌రెడ్డి, మిరుదొడ్డి భాను, రంజాని నరేష్, శీల ప్రశాంత్, షాదుల్ పాప, బండారి సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

ముస్తాబాద్, మే 25( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్



సంపత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టీకాల కార్యక్రమం వల్లే భారతదేశం పోలియో రహిత దేశంగా నిలిచిందని తెలిపారు. చిన్నపిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు నిర్దేశించిన సమయంలో, నిర్దేశించిన మోతాదులో ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సిన్లు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు డ్యూ లిస్ట్ ప్రకారం ప్రణాళికాబద్ధంగా ప్రతి బుధవారం, శనివారం చిన్నపిల్లలు మరియు గర్భిణీలకు టీకాలు అందించాలని ఆదేశించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి సబ్ సెంటర్‌లో ఓ ఆర్ ఎస్ కార్నర్ ఏర్పాటు చేసి, ప్రజలకు ఓ ఆర్ ఎస్ ద్రావణం వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎండల కారణంగా డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అఫీజా, బిహెచ్ఎన్ జ్యోతి, హెచ్ ఈ ఓ భూమయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభించిన సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య

ఇల్లంతకుంట మే 25(ప్రజాజ్యోతి)
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని





పెద్దలింగాపూర్ గ్రామంలో ని కొత్త కుంట నుండి పంగిడి చెరువు వరకు రెండున్నర కిలోమీటర్ల వరకు పీడర్ ఛానల్ పూడికతీత పనులను సర్పంచ్ గన్నేరం వసంత ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువల పూడిక తీయడం వల్ల వేసవిలోని చెరువులోకి మీరు సులభంగా చేరుతుందని ఇట్టి కాలువలను రైతులు ధ్వంసం చేయకుండా కాపాడు కోవాలి గత కొంతకాలంగా రంగనాయక సాగర్ నుండి వచ్చే నీరు ఈ కాలువల ద్వారానే వస్తుంది కాబట్టి ఈ ప్రాంతాల్లో కాలువకు అడ్డుగా గోడ కట్టవలసి ఉందని దానికి సంబంధించిన నిధులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పనులు పూర్తయ్యేలా కృషి చేస్తామన్నారు అలాగే ఎండ తీవ్రంగా ఉన్నందున కూలీలు ఉదయం 5:30 నుండి పని మొదలు పెడితే 10 గంటల లోపు తిరిగి ఇంటికి వెళ్ళవచ్చు అన్నారు కాబట్టి ఎండ దెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## సలంద్రి అగ్నిప్రమాదంపై ఎక్సైజ్ అధికారుల విచారణ

ధర్మారం,మే25(ప్రజా జ్యోతి న్యూస్):
ధర్మారం మండలంలోని సలంద్రి సమీపంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాద ఘటనలో పూర్తిగా తాటి వనం కాలిపోవడంతో సోమవారం పెద్దపల్లి ఎక్సైజ్ శాఖ అధికారులు ఘటన స్థలాన్ని సందర్శించి పరిశీ



లించారు.పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ నాగేశ్వరరావు,ఎస్సై జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో అధికారులు ప్రమాద స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పంచనామ నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక గౌడ సంఘం సభ్యులను, గ్రామస్తులను అడిగి ప్రమాదానికి గల కారణాలను తెలుసుకున్నారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందా లేక ఇతర కారణాలున్నాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ప్రమాదంలో అనేక తాటి చెట్లు దగ్ధమవడంతో గౌడ కులస్తులకు భారీ నష్టం వాటిల్లినట్లు తెలిపారు.

అధికారులు కాలిపోయిన తాటి చెట్ల సంఖ్య,జరిగిన ఆస్తి నష్టం తదితర వివరాలను నమోదు చేశారు. నష్టపరిహారం అంచనా వేసి పూర్తి నివేదికను ఎక్సైజ్ శాఖ ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. బాధితులకు ప్రభుత్వం తరఫున సహాయం అందించే అంశంపై కూడా పరిశీలిస్తామని పేర్కొన్నారు. స్థానికులు త్వరితగతిన నష్టపరిహారం అందించాలని అధికారులను కోరారు.

## జంక్ ఫుడ్‌కు నో చెప్పండి

### 99రోజుల ప్రణాళికలో పోషకాహార ప్రచారం

కొడిమ్యాల,మే 25,(ప్రజాజ్యోతి):
99 రోజుల ప్రణాళికలో భాగంగా మండలంలోని తిప్పాయపల్లి గ్రామంలో స్థానికంగా లభించే పోషకాహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకు



వంటల పోటీలు నిర్వహించారు. "జంక్ ఫుడ్‌కు నో చెప్పండి" అనే సందేశంతో ఆహార వైవిధ్యంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు ఏఎన్ఎంలు లత, వనలక్ష్మి ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు రక్త పరీక్షలు నిర్వహించారు. వంటల పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ల్యాగల రాజేశం, గర్భిణీలు, తల్లులు, పిల్లలు, గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం వెంటనే మిల్లులకు తరలించాలి

### కలెక్టర్ సత్యప్రసాద్

కొడిమ్యాల, మే 25,(ప్రజాజ్యోతి):
రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండలం దబ్బుతిమ్మయపల్లి గ్రామంలోని సెర్ప్ ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. రైతుల నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని ఆలస్యం లేకుండా వెంటనే లారీలలో లోడ్ చేసి



సంబంధిత రైస్‌మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా కొనసాగాలని సూచించారు. అలాగే ట్యాబ్‌లలో డేటా ఎంట్రీలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం నిల్వ, రవాణా, రికార్డుల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ జితేందర్, తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో స్వరూప, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, వీఓఏ ఫరీన్,తదితరులు పాల్గొన్నారు.

## చల్గల్ గ్రామంలో గంజాయి పట్టివేత

### ముగ్గురు నిందితుల అరెస్ట్.. 1.6 కిలోల గంజాయి స్వాధీనం

జగిత్యాల రూరల్, మే 25,(ప్రజాజ్యోతి):
జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చల్గల్ గ్రామంలో అక్రమంగా రవాణా అవుతున్న గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. జగిత్యాల రూరల్ పోలీసులు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో సుమారు 1675 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, గ్రామంలో గంజాయి విక్రయాలు జరుగుతు



న్నాయనే సమాచారంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయిని అక్రమంగా తరలిస్తూ విక్రయిస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 1.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.
అరెస్టు చేసిన నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, గంజాయి విక్రయాలు, రవాణాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రాజిరెడ్డికి ఘన సన్మానం

ముస్తాబాద్, మే 25 ( ప్రజా జ్యోతి):
రాజన్న సిరిసిల్ల జిల్లా ఆత్మ నియోజకవర్గ కమిటీ చైర్మన్‌గా ఇటీవల నియమితులైన కొండం రాజిరెడ్డిని కాంగ్రెస్ నాయకులు ఘనంగా



సన్మానించారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాంపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు సుపరిచితుడిగా, సేవా భావంతో పనిచేసే వ్యక్తిగా గుర్తింపు పొందిన కొండం రాజిరెడ్డిని ఆత్మ కమిటీ చైర్మన్‌గా నియమించడం అభినందనీయమని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు. కొత్త బాధ్యతలు చేపట్టిన రాజిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జెల రాజు, కాంగ్రెస్ నాయకుడు ఉచిడి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### చదువుతోనే పేదవాడు
# ధనవంతుడు కాగలడు మంత్రి తుమ్మల

- విశ్వశాంతి విద్యార్థికి మంత్రి తుమ్మల సత్కారం
- యండి మహబూబ్ అర్ఫాజ్ అలీ చదువుకు చేయూతనిస్తా



**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)**
క్రమశిక్షణ, విలువలతో కూడిన చదువుతో పేదవారు సైతం ధనవంతులు కాగలరని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ పాలీసెట్--2026 ప్రవేశ పరీక్షలో 120/120 మార్కులతో రాష్ట్ర ప్రథమ స్థానం ఫస్ట్ ర్యాంక్ సాధించిన విశ్వశాంతి స్కూల్ (సత్తుపల్లి) విద్యార్థి మహ్మద్ మహబూబ్ అర్ఫాజ్ అలీని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు సోమవారం ఘనంగా సత్కరించారు. అతని వున్నత చదువుకు సహకరిస్తానని భరోసా ఇచ్చారు. శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. సత్తుపల్లి ప్రాంతం నుంచి తొలిసారిగా రాష్ట్ర స్థాయిలో ప్రథమ ర్యాంకు రావడం గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు.మంత్రి తుమ్మల మాట్లాడుతూ, చదువు మనిషి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివంతమైన సాధనమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత విద్యలో రాణించి సత్తుపల్లి ఖ్యాతిని మరింత పెంచాలని అర్ఫాజ్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి స్కూల్ యాజమాన్యం పసుపులేటి నాగేశ్వరరావు, నరుకుళ్ల సత్యనారాయణ, అఫ్జల్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులను తుమ్మల అభినందించారు.

# రైతులకు జీలుగు విత్తనాలు పంపిణీ చేసిన ఏఎంసి దోమ



**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో, స్థానిక శాసన సభ్యురాలు ఆదేశాల మేరకు రైతులకు జీలుగు విత్తనాలు అందించాలని సోమవారం మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లో జీలుకు విత్తనాలు వేయడం వల్ల మంచి ఎరువు అవుతుందని,దీని ద్వారా అధిక పంట దిగుబడి జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీతో రైతులు అభివృద్ధి చెందాలని, అన్ని విధాల శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అండ దండలు ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చింతాల లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు బొమ్మ రెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, పల్లె రామకృష్ణ, వెచ్చ రాంప్రసాద్,రైతులు,సొసైటీ సీఈవో జగన్ మోహన్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ, టిఫిన్, మెడికల్ కిట్ పంపిణీ: ఎంపీడీవో

**సత్తుపల్లి మే25(ప్రజా జ్యోతి)**
మండల పరిధిలోని రుద్రాక్షపల్లి గ్రామం లో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల మేరకు సుమారు 150 మంది ఉపాధి హామీ కూలీలకు టిఫిన్, మజ్జిగ, మెడికల్ కిట్ ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, సర్పంచ్ పాయం నాగేంద్ర ఆధ్వర్యంలో



సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ వేడిని దృష్ట్యా, జాగ్రత్తగా ఉండాలని, ఎక్కువ మంచినీరు తీసుకోవాలని, బాడీ డిహైడ్రేషన్ కాకుండా చూడాలని, ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే వైద్యుడిని సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ఉపాధి కూలీలు,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్
- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు.వేంసూరు మండలం భీమవరం గ్రామానికి చెందిన కంచపోగు సురేష్ తన కుమారుడు అభిషేక్ కు బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ నిబంధన ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం అర్బన్ మండలం, అల్లిపురం గ్రామానికి చెందిన పి.భవాని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పిడి హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఏన్కూరు మండలం తిమ్మారావుపేట గ్రామానికి చెందిన ఆంజనేయులు తన తాతకి సర్వే నెంబర్ 30 లో 9 ఎకరాల 38 గుంటలు భూమి ఉందని,అందులో నాలుగు ఎకరాల 38 గుంటల భూమి వేరే వ్యక్తి మీద పట్టా అయిందని అది రద్దు చేసి తమ భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా,తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

### తీవ్ర ఎండలు, వడగాలుల
# నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న సమయంలో బయటకు రావద్దు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లాలో తీవ్ర ఎండలు,వడగాలులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు అవుతున్నందున, ముఖ్యంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎండ తీవ్రత వల్ల వడదెబ్బకు గురయ్యే ప్రమాదం అధికంగా ఉండడంతో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రజలు తరచుగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, నిమ్మరసం వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, పుచ్చకాయ, దోసకాయ వంటి నీటి శాతం అధికంగా ఉండే పండ్లను తీసుకోవాలని తెలిపారు. బయటకు వెళ్లే సమయంలో గొడుగు, టోపీ, తడి గుడ్డ వంటివి ఉపయోగించాలని, పలుచటి, లేత రంగు దుస్తులు ధరించాలని సూచించారు. వీలైనంత వరకు చెట్ల నీడలో లేదా చల్లని ప్రదేశాల్లో విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు.భారీ భోజనాలు, మద్యం, కాఫీ వంటి డీహైడ్రేషన్‌కు కారణమయ్యే పానీయాలను నివారించాలని,చిన్నపిల్లలను వృద్ధులను ఎండలో ఎక్కువసేపు ఉంచవద్దని కలెక్టర్ హెచ్చరించారు.



అలాగే పార్క్ చేసిన వాహనాల్లో పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా వదిలి పెట్టవద్దని సూచించారు. వడదెబ్బ లక్షణాలైన అధిక జ్వరం,తలనొప్పి, తల తిరగడం, వాంతులు, అలసట, చెమట ఆగిపోవడం, స్పృహ కోల్పోవడం వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే బాధితులను చల్లని ప్రదేశానికి తరలించి, చల్లటి నీటితో శరీరాన్ని తడపాలని తెలిపారు. ఓఆర్ఎస్ ద్రావణం ఇవ్వాలని, అవసరమైతే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు.ప్రజలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

### ఫోర్‌వే పనుల నిర్లక్ష్యం
# రోడ్డెక్కిన అన్నపురెడ్డిపల్లి గ్రామస్తులు

- ఫోర్‌వే పనులు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్
- నిరసనతో నిలిచిన ట్రాఫిక్
- రోడ్డుపై ఆగిన కలెక్టర్ వాహనం
- దుమ్ము ధూళి, కంకర రాళ్లు, డ్రైనేజీ సమస్యలతో ప్రజల ఆవేదన
- స్పందించిన అధికారులు
- సమస్య పరిష్కారానికి హామీ








**అన్నపురెడ్డిపల్లి, మే 25, ప్రజా జ్యోతి:**
అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఫోర్‌వే రోడ్డు పనుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు సోమవారం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ ప్రధాన కూడలిలో సుమారు 200 మందికి పైగా గ్రామస్తులు టెంట్ ఏర్పాటు చేసి రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఫోర్‌వే రోడ్డు పనులు సక్రమంగా జరగకపోవడం, మధ్యలో నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మే 4వ తేదీ నుంచి పనులు మందగించి దాదాపు నిలిచిపోయాయని, మధ్య మధ్యలో వాటరింగ్ చేయడం తప్ప నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. రోడ్డుపై వేసిన కంకర కారణంగా లారీలు, ఇతర వాహనాలు వేగంగా వెళ్లే సమయంలో రాళ్లు ఎగిసి ఇరువైపులా ఉన్న ప్రజలపై తగులుతున్నాయని తెలిపారు. ఇప్పటికే చిన్నచిన్న ప్రమాదాలు చోటుచేసుకున్నాయని, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు భయాందోళనల మధ్య ప్రయాణించాల్సి వస్తోందని పేర్కొన్నారు.రోడ్డు పనుల సమయంలో సరిపడా నీరు చల్లకపోవడం వల్ల ఎగిసిపడుతున్న దుమ్ము ధూళి సమీప ఇళ్లలోకి చేరి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని నిరసనకారులు తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సమస్యలు, అలర్జీలు మరియు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో దుమ్ము ధూళి మరింత ఎక్కువగా ఉండటంతో బయటకు రావడానికే ప్రజలు ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అన్నపురెడ్డిపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ లాకావత్ లక్ష్మి, ఉపసర్పంచ్ మారగాని అశోక్, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు, ఎమ్మెల్యే స్పందించి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రహదారిపై బైకులు అడ్డుగా ఉంచి ట్రాఫిక్‌ను నిలిపివేసి నిరసన తెలిపారు. దీంతో ఇరువైపులా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఇదే సమయంలో యాతాలకుంటలో నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, అన్నపురెడ్డిపల్లి తహసీల్దార్ స్వర్ణతో పాటు పలువురు అధికారుల వాహనాలు కూడా ట్రాఫిక్‌లో కొంతసేపు నిలిచిపోయినట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫోర్‌వే రోడ్డు సమస్యపై వివరించినట్లు తెలిసింది. రోడ్డు పనులు నిలిచిపోవడం, కంకర రాళ్లు ఎగిసి ప్రమాదాలు జరగడం, దుమ్ము ధూళి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురవుతున్న పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడతామని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, తహసీల్దార్ స్వర్ణతో పాటు అధికారులు హామీ ఇచ్చినట్లు నిరసనకారులు తెలిపారు. అదేవిధంగా రోడ్డు నిర్మాణంతో పాటు ఇరువైపులా డ్రైనేజీలు కూడా ఏర్పాటు చేసి పనులు ముందుకు తీసుకెళ్లాలని కొంతమంది గ్రామ పెద్దలు, నాయకులు నిరసన కార్యక్రమంలో డిమాండ్ చేశారు. డ్రైనేజీలు లేకపోవడం వల్ల చిన్నపాటి వర్షానికే అక్కడక్కడ నీరు నిలిచి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది మరింత పెద్ద సమస్యలకు దారితీసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు పనులు పూర్తిగా నిలిచిపోవడం, దుమ్ము ధూళి, కంకర రాళ్లు, డ్రైనేజీ సమస్యలతో గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు నాయకులు మాట్లాడారు. త్వరలోనే పనులు ప్రారంభం కాకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఫోర్‌వే రోడ్డు పనుల విషయంలో సంబంధిత అధికారులు, గుత్తేదారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన పనులను పూర్తి చేసి, దుమ్ము ధూళి నియంత్రణతో పాటు డ్రైనేజీ, భద్రతా చర్యలు చేపట్టి గ్రామస్తుల ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

### ఆగస్టు 15లోపు
# యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- వచ్చే వర్షాకాలానికే బేతుపల్లి చెరువుకు గోదావరి జలాలు చేరాలి
- డిస్ట్రిబ్యూటరీ కాలువల భూసేకరణలో రైతులు, ప్రజాప్రతినిధులు సహకరించాలి
- యాతాలకుంట టన్నెల్ ను పరిశీలించిన మంత్రి తుమ్మల






**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఆగస్టు 15లోపు యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులను ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.సత్తుపల్లి మండలం యాతాలకుంట గ్రామంలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్ ను సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణలను వెంట తీసుకొని మంత్రి స్వయంగా ట్రాక్టర్ నడుపుకుంటూ టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలు అందించడం ఇక్కడి ప్రజల చిరకాల స్వప్నమని అన్నారు.ఏటూరునాగారం నుంచి పాపికొండల వరకు గోదావరి పరివాహక ప్రాంతం ఉన్నప్పటికీ ఇప్పటి వరకు ఆ జలాలను వినియోగించు కోలేకపోయామని తెలిపారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ ఖమ్మం సరిహద్దుల వరకు వచ్చినా సిల్ట్ సమస్యలు, ఇతర ప్రాంతాల ఆయకట్టు కారణంగా జిల్లాకు నీరు అందలేదని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కొంత మేర ఉపశమనం ఇచ్చినా,ఖమ్మం జిల్లా ఎత్తైన ప్రాంతంలో ఉండటంతో గోదావరి జలాలను వినియో గించుకోవాలంటే లిఫ్ట్ ఇరిగేషన్ మాత్రమే మార్గమని తెలిపారు. ఎన్టీఆర్ హయాం నుంచి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ప్రతి ముఖ్యమంత్రిని ఖమ్మం జిల్లాకు లిఫ్ట్ ఇరిగేషన్ మంజూరు చేయాలని కోరుతూ పోరాడానని పేర్కొన్నారు.1997-98లో నాగార్జున సాగర్ నుంచి శ్రీశైలం రైట్ లైన్ కెనాల్ వరకు లిఫ్ట్ పనులను రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేశామని,అదే సమయంలో దేవాదుల,దుమ్ముగూడెం లిఫ్ట్ ప్రాజెక్టులను ప్రతిపాదించామని తెలిపారు.నిధుల కొరత కారణంగా అప్పట్లో దేవాదుల ప్రాజెక్ట్ మాత్రమే ప్రారంభమైందన్నారు. వైఎస్సార్ హయాంలో దుమ్ముగూడెం ప్రాజెక్టును ఇందిరాసాగర్, రాజీవ్ సాగర్ పేర్లతో తీసుకువచ్చారని,రాష్ట్ర విభజన అనంతరం ఇందిరాసాగర్ హెడ్‌వర్క్స్ ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లిపోవడంతో పాటు అవసరమైన అనుమతులు కూడా లేకపోవడంతో ప్రాజెక్ట్ ముందుకు సాగలేదని అన్నారు.రాష్ట్ర ఏర్పాటు అనంతరం అప్పటి ముఖ్యమంత్రిపై ఒత్తిడి తెచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చామని, ఈ ప్రాంతానికి శ్రీ సీతారాములతో ఉన్న అనుబంధం కారణంగా దీనికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని పేరు పెట్టామని తెలిపారు.2016లో 13 వేల కోట్ల పరిపాలనా అనుమతులు వచ్చినప్పటికీ గత ప్రభుత్వ హయాంలో పనులు చాలా నెమ్మదిగా సాగాయని అన్నారు. 100 కిలోమీటర్ల ప్రధాన కాలువ, మూడు పంప్ హౌస్‌లు మాత్రమే పూర్తయ్యాయని, ప్రస్తుతం నాలుగో పంప్ హౌస్ పనులు కొనసాగు తున్నాయని,వాటిని పూర్తి చేస్తామని చెప్పారు.సత్తుపల్లి ట్రంక్‌లో భాగమైన యాతాలకుంట టన్నెల్ ద్వారానే ప్రధాన కాలువ నుంచి నీరు సరఫరా అవుతుందని వివరించారు.గత ప్రభుత్వం టన్నెల్ నిర్మించాలా, పైపులైన్ వేయాలా అనే విషయంలో నిర్ణయం తీసుకోలేదని, భద్రాచలం పర్యటన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఒత్తిడి తీసుకువచ్చి పెండింగ్ పనులను ప్రారంభించామని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 10 వేల కోట్లు ఖర్చు చేశామని, మరో 7 నుంచి 8 వేల కోట్లు వెచ్చిస్తే కాలువల పనులు పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తి స్థాయిలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు.రాజీవ్ లింక్ కాలువను ఆరు నెలల్లో పూర్తి చేశామని, వచ్చే జూన్ నాటికి గోదావరి జలాలతో వైరా ప్రాజెక్టును నింపి లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. యాతాలకుంట టన్నెల్ పూర్తైతే మరో లక్ష ఎకరాలకు గోదావరి జలాలు అందుతాయని పేర్కొన్నారు.యాతాలకుంట టన్నెల్ పనులు 16 నెలల క్రితం ప్రారంభమై,ఏజెన్సీ అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి టన్నెల్ నిర్మాణాన్ని పూర్తి చేశారని అభినందించారు. టన్నెల్ లైనింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని, రెండు వైపులా పనులు వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే వర్షాకాలానికే యాతాలకుంట టన్నెల్ ద్వారా గోదావరి జలాలు బేతుపల్లి చెరువుకు చేరాలనేది తన కోరిక అని అన్నారు.ప్రధాన కాలువ భూసేకరణ పూర్తి చేసిన కలెక్టర్ లకు మంత్రి అభినందనలు తెలిపారు.డిస్ట్రిబ్యూటరీ కాలువల కోసం ఇంకా 11వేల ఎకరాల భూమి అవసరమని, భూసేకరణపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గత ప్రభుత్వం డిస్ట్రిబ్యూటరీ కాలువలను నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం సవరించిన అంచనాలకు ఆమోదం తెలిపిందని తెలిపారు.మొదట పినపాక, తరువాత కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాలకు ఈ ఏడాదిలోనే ప్రయోజనం చేకూరుతుందని,కాలువల పనులు త్వరగా పూర్తవ్వాలంటే ఎమ్మెల్యేలు,స్థానిక ప్రజాప్రతినిధులు రైతులతో సమన్వయం చేసి భూసేకరణకు సహకరించాలని కోరారు.యాతాలకుంట టన్నెల్ లైనింగ్ పనులు ఆగస్టు 15లోపు పూర్తి చేయాలని, ఏ సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేలు, కలెక్టర్ల దృష్టికి తీసుకురావాలని ఏజెన్సీకి సూచించారు.భూమి ఇచ్చిన రైతులకు మంచి పరిహారం అందిస్తున్నామని, ప్రాజెక్ట్ కోసం రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మొత్తం 7 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని,జూలూరుపాడు టన్నెల్ పూర్తైతే పాలేరు వరకు గోదావరి జలాలు చేరుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 10 లక్షల ఎకరాలు సాగునీటి పరిధిలోకి వస్తాయని మంత్రి తెలిపారు.జూలూరుపాడు టన్నెల్ టెండర్ ప్రక్రియ పూర్తయ్యిందని, యాతాలకుంట టన్నెల్ లైనింగ్ అనంతరం జూలూరుపాడు టన్నెల్ పనులు వేగవంతం అవుతాయని అన్నారు.భూసేకరణ సమస్యలను త్వరగా పరిష్కరించి పనులు పూర్తి చేయాలని సూచించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు స్థానిక ఎమ్మెల్యేలు, రైతుల సహకారంపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు.గోదావరి జలాలు అందితే ఆయిల్‌పామ్ సాగు విస్తృతంగా పెరుగుతుందని, రైతుల ఆదాయం గణనీయంగా పెరుగుతుందని మంత్రి తెలిపారు. ఉద్యాన పంటలకు తక్కువ నీరు సరిపోతుందని, ఒక ఎకరం వరి సాగు నీటితో ఐదు ఎకరాల ఆయిల్‌పామ్ సాగు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.వరి సాగులో ఎరువులు, మార్కెటింగ్, అకాల వర్షాలు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని అన్నారు.దేశంలో ప్రతి పంటను కొనుగోలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణేనని, వరి, మొక్కజొన్న, జొన్నలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ధాన్యం కొనుగోళ్లు ఆలస్యమవుతున్నా యని విమర్శించారు. డీజిల్ సరఫరా, హమాలీల కొరత, గన్నీ బ్యాగుల సరఫరా తగ్గినా తెలంగాణ దేశంలో అత్యధిక ధాన్యం కొనుగోలు చేస్తున్న రాష్ట్రంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం కేవలం కనీస మద్దతు ధర ప్రకటిస్తోందే తప్ప పంటలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. రైతుల సమస్యలను రాజకీయాలకు ఉపయోగించు కోవడం సిగ్గుచేటని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఏసిపి వసుంధర, ప్రజా ప్రతినిధులు,ఇరిగేషన్ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి

- రాష్ట్ర గిరిజన సంక్షేమ ప్రత్యేక కార్యదర్శి సంతోష్

**భద్రాచలం టౌన్ , మే 25 , ప్రజాజ్యోతి**
గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులాలు, పీఎంహెచ్ వసతిగృహాలలో మౌలిక వసతుల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ ప్రత్యేక కార్యదర్శి సంతోష్ ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలు, పి ఎం హెచ్ వసతిగృహాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు అన్ని వసతి సౌకర్యాలు కల్పించడానికి నిధులు విడుదల అయినందున సంబంధిత డిటిడిఓలు తప్పనిసరిగా విద్యార్థినీ విద్యార్థుల పోస్ట్మెట్రిక్ స్కాలర్షిప్ పెండింగ్ లేకుండా అన్ని కళాశాలలలో చదువుతున్న పిల్లలకు అందే విధంగా చూసి కళాశాల నుంచి క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలోని అలాగే జెన్ భాగి దారి అభియాన్ పథకం కింద మారుమూల గిరిజన గ్రామాలలో చేపట్టిన కార్యక్రమాల సంబంధించిన ప్రతిపాదనలు త్వరితగతిన పంపించాలని అన్నారు. అలాగే గిరిజన సంక్షేమ శాఖ వీలు, డిఇలు ,ఏఈలు కేంద్రం మరియు స్టేట్ గవర్నమెంట్ ద్వారా విడుదలయ్యే 275 ఆర్టికల్ కింద మంజూరైన నిధులతో ఈ సంవత్సరం 100% అన్ని పాఠశాలల్లో ముఖ్యంగా బాలికల పాఠశాలల్లో మరుగుదొడ్లు మరియు టాయిలెట్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణం పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో పివిటిజి అధికారి గన్యా నాయక్, సిబ్బంది కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా పద్మ పురస్కారాలు

మొదటిపేజీ తరువాయి..

ఈ పురస్కారం దక్కగా.. వారిలో ఐదుగురు పద్మవిభూషణ్, 13 మంది పద్మభూషణ్, 113 మంది పద్మశ్రీలకు ఎంపికయ్యారు. తొలుత సోమవారం 60 మందికి ఈ పురస్కారాలు అందచేశారు.



కార్యక్రమానికి ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణకు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ పురస్కారాల్ని అందుకోవడం రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యుడు జి.వెంకట్రావుకు, క్యాన్సర్ వైద్య సేవల్లో విశేష కృషి చేసిన డాక్టర్ పి.విజయ్ ఆనంద్ రెడ్డికి పద్మ గౌరవం లభించింది. అలాగే కూచిపూడి నృత్యకారిణి దీపికా రెడ్డికి పద్మ అవార్డు దక్కింది. అవార్డు గ్రహీతలను రాష్ట్రపతి అభినందిస్తూ.. దేశాభివృద్ధికి వివిధ రంగాల్లో వారు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శమని పేర్కొన్నారు.

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

మొదటిపేజీ తరువాయి..

దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# 70 మంది చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన జగ్గారెడ్డి

**8 ఏళ్ల లోపు చిన్నారులకు ప్రత్యేకంగా సైకిల్స్ పంపిణీ**

**మరో 156 మంది చిన్నారులకు టోకెన్స్ పంపిణీ**

**విడతల వారీగా సైకిల్స్ అందిస్తామన్న జగ్గారెడ్డి**

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:



సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సైకిల్స్ పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. తాజాగా మరో 70 మంది చిన్నారులకు జగ్గారెడ్డి సైకిల్స్ పంపిణీ చేశారు. 8 ఏళ్ల లోపు వయసున్న చిన్నారులకు సైకిల్స్ అందించేలా ప్రత్యేకంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటివరకు మొత్తం 400 సైకిల్స్ పంపిణీ పూర్తి అయ్యింది. తమ కార్యాలయంలో ఆధార్ జిరాక్స్ ఇచ్చి, పేర్లు నమోదు చేసుకున్న అందరికీ విడతల వారీగా సైకిల్స్ అందిస్తామని జగ్గారెడ్డి స్పష్టం చేశారు. సైకిల్స్ పంపిణీ



కార్యక్రమం వద్దకు వచ్చి, గతంలోనే తమ పేర్లను నమోదు చేసుకున్న 156మంది చిన్నారులకు జగ్గారెడ్డి టోకెన్స్ అందించారు. వచ్చే ఆదివారం వారికి సైకిల్స్ అందిస్తామని చెప్పారు.

**చిన్నారులతో ముచ్చటిస్తూ..!**

సైకిల్స్ పంపిణీ సందర్భంగా జగ్గారెడ్డి చిన్నారులతో ముచ్చటిస్తూ సరదాగా గడిపారు. వారితో కరచాలనం చేస్తూ, హాయ్ చెబుతూ వారితో కలిసిపోయారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, పార్టీ సీనియర్ నాయకుడు కూన సంతోష్, సుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పరస్పర అవగాహనతోటే కృష్ణా జలాల వినియోగం

రెండు రాష్ట్రాల మధ్యన ఒడంబడిక కుదుర్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణా-కర్ణాటక రాష్ట్రల మధ్యన కృష్ణా జలాల వినియోగం, త్రాగు,సాగునీటి అవసరాలపై కర్ణాటక రాష్ట్ర చిన్ననీటి తరహా శాఖామంత్రి బోసురాజు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తో డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ సచివాలయంలో సోమవారం రోజు భేటి అయ్యారు. భేటీలో రాష్ట్ర ఎక్సయిజ్ శాఖామంత్రి జూపల్లి కృష్ణారావు, పశుసంవర్ధక, క్రీడల శాఖామంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర ప్రణాళికా శాఖా సంఘం వైస్ చైర్మన్ జీ. చిన్నారెడ్డి రాయచూరు లోకసభ సభ్యులు జీ. కుమార్ నాయక్,నాగర్ కర్నూల్ లోకసభ సభ్యులు మల్లు రవి లతో పాటు రాయచూరు రూరల్ శాసనసభ్యులు బసన్నగౌడ ఉమ్మడి పాలమూరు జిల్లాకు చెందిన శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,మేఘారెడ్డి,శివకుమార్ రెడ్డి,వంశీకృష్ణ,రాష్ట్ర నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్,సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, ఇ. ఎన్.సి రమేశ్ బాబు,కర్ణాటక రాష్ట్ర చిన్నతరహా నీటిపారుదల శాఖా కార్యదర్శి బి.కే పవిత్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణా జలాలను రెండు రాష్ట్రాల వినియోగంపై పరస్పర అవగాహనతో



స్నేహాపూర్వక వాతావరణంలో చర్చలు నిర్వహించామన్నారు. భవిష్యత్తులో అనుసరించ బోయే విధానాలు ఉభయ రాష్ట్రాలకు ప్రయోజనాకారిగే ఉండేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. తెలంగాణా రాష్ట్ర ప్రయోజనాలకు భంగం వాటిల్ల కుండా ఉండేలా అనుసరించాల్సిన ప్రతిపాదనలను కర్ణాటక చిన్న నీటి తరహా శాఖామంత్రి బోసురాజు కు సమగ్రంగా వివరించినట్లు ఆయన తెలిపారు. కృష్ణా నదిపై ప్రతిపాదిత బ్యారేజ్ నిర్మాణానికి సంబంధించిన సాంకేతికత అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణా సాగునీటి, త్రాగునీటి హక్కులు పరిరక్షణ భవిష్యత్ అవసరాలకు అనుసరించాల్సిన విధి విధానలపై ప్రాథమిక చర్చలు జరిపినట్లు ఆయన తెలిపారు. అంతర్ రాష్ట్ర సమన్వయంతో త్రాగునీటి సమస్యకు శాశ్వతంగా పరిష్కారానికి రూపొందించిన ప్రతిపాదనలు కర్ణాటక ముందుంచినట్లు ఆయన చెప్పారు. కృష్ణా నది జలాశయాల వినియోగంపై జరిగిన ఉభయ రాష్ట్రాల చర్చలలో తెలంగాణా రైతాంగం సాగునీటి అవసరాలకు పూర్తి స్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి చర్చించినట్లు ఆయన తెలిపారు. సాగునీటి, త్రాగునీటి విషయంలో రాష్ట్ర హక్కులకు భంగం వాటిల్ల కుండా ఉభయ రాష్ట్రాలకు సానుకూలంగా ఉండే విదంగా కృష్ణా జలాల వినియోగం పై కూలంకషంగా రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జాతిగాయని ఆయన తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్యన జరిగిన చర్చలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి వివరించి సమిష్టి నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

## మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్‌గా భూమి పూజ చేసిన ముఖ్యమంత్రి

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న మహిళా వారోత్సవాల సందర్భంగా



సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించనున్న 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు వర్చువల్ విధానంలో భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళా సంఘాల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. గ్రామీణ మహిళలు సమావేశాలు నిర్వహించు కోవడానికి, ఉపాధి నైపుణ్య శిక్షణ పొందడానికి, వారు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించడానికి మహిళా గ్రామ సంఘ భవనాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు ఇప్పటికే రూ.60,472 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందించామని, వచ్చే ఐదేళ్లలో రూ.లక్ష కోట్ల రుణాలను అందించి మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం తోడ్పడు తుందని పేర్కొన్నారు.పెట్రోల్ బంకులు, ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే బస్సుల కొనుగోలు, సోలార్ ప్లాంట్ల ఏర్పాటులో కూడా మహిళా



సంఘాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.మహిళల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీ ద్వారా మహిళా సంఘ సభ్యులకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చామని తెలిపారు.
అనంతరం పలు జిల్లాలకు చెందిన మహిళా సంఘాల సభ్యులు తమ విజయ గాథలను,అనుభవాలను పంచుకున్నారు.సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్,టిజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత, డీఆర్‌డీఓ జ్యోతి, బీడబ్ల్యూఓ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులు వీక్షించారు.

బీఆర్ఎస్ వచ్చాక 24 గంటల

# తాగునీరిస్తాం

మొదటిపేజీ తరువాయి..

నియోజకవర్గంలో బీఆర్ఎస్ జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ కార్యకర్తలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ కట్టిన ఫ్లై ఓవర్లు, ఆసుపత్రులు, భవనాలను ఓపెన్ చేస్తూ తామే చేశామని అబద్ధాలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో కేవలం అభివృద్ధిపైన మాత్రమే దృష్టి సారించామని.. ఈసారి అధికారంలోకి వచ్చాక పార్టీకి అండగా ఉన్న కార్యకర్త, నాయకుడికి తగిన అవకాశం, గౌరవం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నమోదు చేసిన దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఏ ఒక్కరి ఓటు కోల్పోకుండా బీఆర్ఎస్ శ్రేణులు పనిచేయాలని నేతలకు కేటీఆర్ దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చి ఇంటింటికీ మంచినీటి గోస తీర్చారని కేటీఆర్ తెలిపారు. ఏడాదిన్నరలోనే కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని పేర్కొన్నారు. 2028లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో 24 గంటలు మంచినీళ్లు ఇస్తామని తెలిపారు. వ్యవసాయం, పరిశ్రమలకు కేసీఆర్ 24 గంటల కరెంటు ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. 24 గంటలు మంచినీళ్లు ఇచ్చేది కూడా కేసీఆరే అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగం దివాళా తీసిందని కేటీఆర్ తెలిపారు. ఇందిరాపార్క్ దగ్గర సెంట్రింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నారని పేర్కొన్నారు. సెంట్రింగ్ వర్కర్లు, నిర్మాణ రంగ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మళ్లీ రాబోయేది కేసీఆర్.. గులాబీ జెండానే అని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే మిమ్మల్ని ఆదుకుంటామని అన్నారు. సెంట్రింగ్ కార్మికులకు బీమాతో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం.. సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. కూకట్‌పల్లిలోని 15 డివిజన్లలో కొత్త అధ్యక్షులను నియమిస్తామని కేటీఆర్ తెలిపారు. జూన్‌లో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. కూకట్‌పల్లిలో కార్పొరేటర్లు నిబద్ధత కలిసిన సైనికుల్లా పనిచేశారని అన్నారు. ఎవరైతే ప్రజల చుట్టూ తిరుగుతారో.. వాళ్లకే కార్పొరేట్ టికెట్లు ఇస్తామని పునరుద్ఘాటించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని బీఆర్ఎస్ నాయకులకు పిలుపునిచ్చారు. సర్వేల ఆధారంగా కార్పొరేటర్లకు టికెట్లు కేటాయిస్తామని చెప్పారు. డిజిటల్ పద్ధతిలో పార్టీ సభ్యత్వ నమోదు చేపడుతున్నామని తెలిపారు. సభ్యత్వ నమోదు తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సర్‌పై అవగాహన కల్పిస్తామని చెప్పారు. తెలంగాణలో 3.39 కోట్ల ఓటర్లు ఉన్నారని అన్నారు. రాష్ట్రంలో 35,985 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. మన పార్టీ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ప్రతి ఓటు విలువైనదే.. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో పేదలు సుఖంగా జీవించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. తమ హయాంలో ఏ ఒక్కరినీ ఇబ్బంది పెట్టలేదని చెప్పారు. పేదలు తెలియక ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకుంటే జీవో 58, 59 కింద పట్టాలు ఇచ్చామని అన్నారు. రెండున్నర లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. హైదరాబాద్ నగరంలో ఒక్క ఇందిరమ్మ ఇల్లు కట్టినట్లు చూపిస్తే నేను శాశ్వతంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని సవాలు విసిరారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ శనివారం, ఆదివారం నాడు ఇండ్లు కూలగొట్టారని కేటీఆర్ మండిపడ్డారు. కూకట్‌పల్లిలో బుచ్చమ్మ ఇంటికి హైడ్రా అధికారులు నోటీసులు అంటించారని.. ఇల్లు పోతుందనే భయంతో ఆ మహిళ ఆత్మహత్య చేసుకుందని తెలిపారు. హైదరాబాద్‌లో ఒక్క ఇల్లు కట్టలేదు.. కానీ కూలగొట్టిన ఇండ్లు వేలల్లో ఉన్నాయని పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇండ్లు కూలగొట్టే ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. గుంపు మేస్త్రీ అంటే ఇళ్లను కట్టాలి కానీ రేవంత్ రెడ్డి మాత్రం ఇళ్లను కూలగొడుతున్నాడని మండిపడ్డారు. దేశం మొత్తం కాంగ్రెస్ దరిద్రాన్ని వదిలించు కున్నారని.. తెలంగాణలో మాత్రం ఆ దరిద్రాన్ని తెచ్చుకున్నామని అన్నారు. దొంగ గ్యారంటీ కార్డులతో కొంప ముంచారని మండిపడ్డారు. కేసీఆర్ కల్యాణ లక్ష్మికి రూ.లక్ష ఇస్తే.. కాంగ్రెస్ వాళ్లు అదనంగా తులం బంగారం ఇస్తామని అన్నారని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క రూపాయి అయినా పెన్షన్ పెంచిందా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లయ్యిందని.. ఒక్కరికైనా రూ.2500 వచ్చాయా అని అడిగారు. కోడలుకు రూ.2500 ఇస్తామన్నాడని.. అత్తకు 4వేల పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చాడని తెలిపారు. ఇలా ప్రతి వర్గానికి శఠగోపం పెట్టారని అన్నారు. కేసీఆర్ హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని కేటీఆర్ తెలిపారు.

## దుర్భర పరిస్థితుల్లో తెలంగాణ రైతులు

సిద్దిపేట,మే25(ప్రజాజ్యోతి): ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు అరిగోస పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. యూరియా, సాగునీరు, కరెంట్ సరఫరా, పండిన పంట కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా ఫెయిల్ అయ్యిందన్నారు. రైతులు ఇంత బాధపడటం మొట్టమొదటి సారి చూస్తున్నామన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలోని ఐకేపీ సెంటర్లో వరి ధాన్యాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. గతంలో ఈ ప్రభుత్వం ఉన్నా ఇట్లాంటి దుర్భర పరిస్థితులు ఎదురు కాలేదని చెప్పుకొచ్చారు. 'ఉత్తమ్ నీది నోరా మోరా.. మొన్న 90 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అని చెప్పి ఇప్పుడు 70 లక్షల మెట్రిక్ టన్నులు కొంటాం అనడం ఎంతవరకు సబబు' అని ప్రశ్నించారు. కేంద్రంపై నెపం నెట్టడం కాదని.. కేంద్రం మెడలు వంచి ధాన్యం కొనాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. కోటి మెట్రిక్ టన్నుల ధాన్యంలో 70 లక్షలు కొంటే మిగతా ధాన్యాన్ని రైతులు ఏం చేసుకోవాలని మాజీ మంత్రి ప్రశ్నించారు. తాలు పెడితే తోలు తీస్తా అని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. సిద్దిపేట నియోజకవర్గంలో క్వింటాల్‌కు 5 కిలోలు తరుగు తీస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయిందని విమర్శించారు. రోహిణి కార్తె వచ్చినా కల్లాల్లోనే ధాన్యం, రైతులు ఉన్న పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటిదాకా ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నదని తెలిపారు. రైతులు గుండెలు బాదుకుంటున్నా ఈ ప్రభుత్వానికి కళ్లు కనబడటం లేదంటూ విమర్శలు గుప్పించారు. వరి కుప్పలపైనే రైతులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 12 మంది రైతులు ప్రాణాలు వదిలారని హరీశ్ రావు తెలిపారు. 'మిషన్ మోడ్‌లో వడ్లు కొనాలని రేవంత్ అంటున్నారు.

# ప్రకృతి పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత: మంత్రి కొండా సురేఖ

## పర్యావరణ పరిరక్షణతోనే భావితరాలకు భద్రమైన భవిష్యత్ :మంత్రి దామోదర రాజనర్సింహ

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:
అడవుల నరికివేత, పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్



ప్రభావంతో వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ప్రకృతిని కాపాడుకో వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రూ.1.44 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన జిల్లా అటవీశాఖ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మరియు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, టి జి ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డితో కలిసి సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవ కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా బొంతపల్లి సమీపంలో "అమృత వనం", "హరితవనం" పేర్లతో రెండు ఆధునిక ఎకో పార్కులను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు.సంగారెడ్డి, పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి ప్రకృతి అందాలను ఆస్వాదించేలా పార్కుల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. పర్యాటకుల స్పందన ఆధారంగా



'నైట్ స్టే' సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అడవుల సంరక్షణ కోసం అటవీశాఖ ప్రత్యేక చర్యలు చేపడుతోందని, రిజర్వ్ ఫారెస్టుల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేసి అడవి జంతువులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. త్వరలోనే నారాయణఖేడ్, జహీరాబాద్‌తో పాటు జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో కూడా ప్రకృతి వనాల ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి, దానిని సంరక్షించడం ద్వారా ప్రకృతి పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.ప్రకృతి సంపదను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణ ద్వారానే భావితరాలకు భద్రమైన భవిష్యత్ అందించగలమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, మరియు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వన మహోత్సవ కార్యక్రమాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, ప్రకృతి వనాలను అభివృద్ధి చేయడం జరుగుతోందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా బొంతపల్లి వద్ద ఏర్పాటు చేసిన అమృతవనం, హరితవనం వంటి ఎకో పార్కులు ప్రజలకు ప్రకృతి సౌందర్యాన్ని చేరువ చేయడంతో పాటు పర్యావరణ సమతుల్యతకు దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జయప్రకాష్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరతోష్ పంకజ్, నారాయణఖేడ్ శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, జిల్లా అటవీశాఖ అధికారి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967